హైదరాబాద్ వార్త

ఉచిత బస్సు.. మెట్రోకు ఎఫెక్ట్

రోడ్ ట్రాఫిక్ ఇబ్బందులు ఫేస్ చేయకుండా మెట్రోను ఆశ్రయిస్తున్నారు కొందరు అమ్మాయిలు. అయితే గతం కంటే కొంత లేడీస్ రష్ తగ్గదని, కూర్చోవడానికి మెట్రోలో సీట్లు దొరుకుతున్నాయంటున్నారు ఇతర ప్రయాణికులు. అయితే ప్రస్తుతం నగరంలో ఎండ్ టూ ఎండ్ మెట్రో స్టేషన్లు, ఇంటర్‌చేంజ్ మెట్రో స్టేషన్ వద్ద తప్ప మిగతా స్టేషన్లు ఖాళీలుగా దర్శనమిస్తున్నాయి. దీనికి తోడూ మెట్రో స్టేషన్లు, రైళ్లలో లేడీస్ రష్ కంటే మగవాళ్లే ఎక్కువగా కనిపిస్తున్నారు. మెట్రో స్టేషన్ల వరకు, అలాగే మెట్రో స్టేషన్ల నుంచి ఆఫీస్‌లకు వెళ్లే వారు ఆర్టీసి ఫ్రీ జర్నీనీ వాడుకుంటున్నారు. మరో వారం పది రోజుల్లో మెట్రో రైళ్లలో డైలీ రైడర్ సీప్‌పై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

వెలవెలబోయిన మెట్రో స్టేషన్లు

హైదరాబాద్, డిసెంబరు 16 ప్రభాతవార్త: ఆర్టీసి ఉచిత ప్రయాణానికి మహిళల నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. గ్రేటర్ వ్యాప్తంగా ఆర్టీసి బస్సులు లేడీస్‌తో కిటకిటలాడుతున్నాయి. ప్రధాన రూట్లలో తిరిగే ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రష్ కనిపిస్తోంది. షాపింగ్ ఏరియాలు, దేవాలయాలు, టూరిజం స్పాట్‌లు, హాస్పిటల్స్ రూట్లలో వెళ్లే బస్సుల్లో మహిళల రద్దీ ఉంటోంది. ఫ్రీ స్కీమ్ అమలైనప్పటి నుంచి బస్సుల్లో సీట్లు దొరకడం లేదంటున్నారు ప్రయాణికులు. ప్రధాన ఏరియాలను కలుపుతూ వెళ్లే బస్సులన్నీ మహిళా ప్రయాణికులతో రద్దీగా కనిపిస్తున్నాయి. నగరంలో ఎక్కువగా విద్యార్థులు, ఉద్యోగస్తులతో ఆర్టీసి బస్సుల్లో కిక్కిరిసినంత రద్దీ కనిపిస్తోంది. ఇక ఆర్టీసిల్లో ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆ ఎఫెక్ట్ కొంత మెట్రో రైళ్లపై కనిపిస్తోంది. లాంగ్ జర్నీ చేసే వాళ్లు తప్పా, ఎక్కువ మంది ఆర్టీసి ఫ్రీ సర్వీసులకు వాడుకుంటున్నారు. నగరంలో పబ్లిక్ నుంచి మంది ఆదరణ పొందుతున్న మెట్రో రైళ్లపై ఆర్టీసి ఫ్రీ స్కీమ్ ప్రభావం కనిపిస్తోంది. నాన్ పీక్ ఆవర్స్‌లో మెట్రో రైళ్లు ఖాళీగా కనిపిస్తున్నాయి. ఉదయం, సాయంత్రం ఆఫీస్ టైమింగ్స్‌లో మాత్రం మెట్రో బోగీలు ఫుల్ అవుతున్నాయి. అందులోనూ మహళల కంటే మగవారి సంఖ్యే ఎక్కువ ఉంటోంది. గతంలో రోజు 5లక్షల వరకు మెట్రో రైడర్ షీప్ నమోదు అయ్యింది. అయితే, ఆర్టీసిలో మహిళలకు ఉచితం ఇవ్వడంతో కొంత వుమెన్ క్రౌడ్ మెట్రో కంటే ఆర్టీసి వైపు మొగ్గు చూపుతున్నారు. దాదాపు 12 వందల నుంచి 15 వందల వరకు సేవ్ అవుతుందంటూన్నరు. మరికొందరు మెట్రోస్టేషన్ల వరకు ఆర్టీసి బస్సుల్లో ఉచితం ప్రయాణం వినియోగించుకుంటున్నారు. ఆర్టీసి ఉచిత ప్రయాణం అమలు వల్ల మెట్రోకు అంత ఎఫెక్ట్ ఉండదని, మెట్రో రైళ్ల క్రౌండ్ సెపరేట్ అంటున్నారు మెట్రో రైల్ అధికారులు. ప్రస్తుతానికి ఆర్టీసి రద్దీ మెట్రో రైళ్లపై ఎఫెక్ట్ చెప్పలేమని, మరో కొద్దీ రోజులు తర్వాత మెట్రో డైలీ రైడర్ షీప్‌పై క్లారిటీ వస్తుందంటున్నారు. సాధారణంగా నగరంలో ఐటీ, సాఫ్ట్‌వేర్ ఎంప్లాయిస్ ఎక్కువగా మెట్రో జర్నీకి అలవాటు పడ్డారు. దీంతో లాంగ్ జర్నీ చేసే వాళ్లు, ఉప్పల్, ఎల్బీనగర్ నుంచి హైటెక్ సిటీ, రాయదుర్గం, కూకట్‌పల్లి, మియాపూర్ ఏరియాలకు వెళ్లే వారు మెట్రోలో ప్రయాణిస్తున్నారు. ముఖ్యంగా పొల్యూషన్, ట్రాఫిక్ ఫ్రీ జర్నీ కావడం, బేగంపేట్, పంజాగుట్ట, అమీర్‌పేట్, లక్డికాపూల్ లాంటి ట్రాఫిక్ ఏరియాలను దాటుకొని రావడానికి మెట్రోనే బెటర్ అంటున్నారు. మరికొందరు మహిళలు అయితే సొంత వాహనాలను పక్కన పెట్టి ఆర్టీసి సర్వీసును వాడుకుంటున్నారు. మెట్రోలో వెళ్లే వారు కూడా ఫ్రీజర్నీనీ ఉపయోగించుకుంటున్నారు. అయితే పీక్ ఆవర్స్‌లో బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ కూడా వినిపిస్తోంది.

కుత్బుల్లాపూర్‌లో అక్రమ నిర్మాణాలపై కొరడా

జీడిమెట్ల, డిసెంబర్ 16, ప్రభాతవార్త : మహానగరం ఎంత వేగంగా విస్తరిస్తోందో.. అంతే వేగంగా అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయి. ఇప్పటికే అక్రమ కట్టడాలతో సిటీ అతలాకుతలం అవుతుంటే.. నగర శివారుల్లోనూ అదే తంతు కొనసాగుతోంది. భావి భాగ్యనగరానికి శివారుల వరకు ముప్పు తప్పతా అంటే.. ఆక్రమణలు, అక్రమ కట్టడాలు చూస్తే తప్పదనే చెప్పాలి. చినుకుపడితే చాలు భాగ్యనగరం విశ్వరూపం బట్టబయలవుతుంది. చిన్నపాటి వర్షానికే కాలనీలు నీటముపిగిపోతాయి. రోడ్లు నదులను తలపిస్తాయి. దీనికంతటికి కారణం నాలాలు, చెరువులు, కుంటలు ఇలా ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని ఇల్లు నిర్మించుకోవడమే.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అక్రమ కట్టడాలపై అధికారులు కొరడా ఝుళిపంచారు. ప్రభుత్వ స్థలాల్లో వెలిసిన అక్రమణలపై రెవెన్యూ యంత్రాంగం కన్నెర్రజేసింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఆక్రమణలను నేలమట్టం చేసింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పరిధిలోని గాజులరామారం డివిజన్ దేవేందర్‌నగర్, కేసరనగర్ సర్వే నెంబర్ 342, 307లో భారీ ఎంత్తున కూల్చివేతలు చేపట్టారు. కొంతకాలంగా కొందరూ ఆక్రమణలకు పాల్పడుతన్నట్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీనిపై స్పందించిన ఉన్నతాధికారులు సదరు స్థలాలను పరిశీలించారు. ప్రభుత్వ స్థలాలను అక్రమించినట్లు గుర్తించిన అధికారులు వెంటనే తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో అధికారులు పోలీసు బందోబస్తు నడుమ ప్రభుత్వ స్థలాల్లో వెలసిన పదుల సంఖ్యలో నిర్మాణాలను నేలమట్టం చేశారు. అధికారుల చర్యలకు స్థానికులు అడ్డుతగలడంతో పోలీసులు వారిని నియంత్రించడంతో రెవెన్యూ అధికారులు ఆక్రమణలను జేసీబి సహాయంతో తొలగించారు.

కంటోన్మెంట్ బోర్డుకు కేటగిరి ఏ లో రక్షా మంత్రి అవార్డు

కంటోన్మెంట్,డిసెంబర్ 16 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు కేటగిరి ఏ లో రక్షా మంత్రి అవార్డు లభించింది. కేంద్ర రక్షణ శాఖ పరిపాలన విభాగం డైరెక్టర్ జనరల్ విభశర్మ ఉత్తర్వులు జారీ చేశారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలో 2003లో చేపట్టిన స్వచ్ఛ చావని, స్వచ్ఛత చావని చేపట్టిన కార్యక్రమాల్లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు ఏ కేటగిరిలో మొదటి స్థానం దక్కినందుకు సిఈఓ మధుకర్ నాయక్, శానిటరీ సూపరిండెంట్ ఎం.దేవేందర్,ఛీఫ్ ఇంజనీర్ గోపాల క్రిష్ణలతో పాటు వివిధ విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగులు బోర్డు ఎంప్లాయిస్ యూనియన్ సంతోషం వ్యక్తం చేశారు.

భారీగా గంజాయి పట్టివేత

అంతరాష్ట్ర సరఫరా ముఠాకు చెందిన నలుగురు వ్యక్తుల అరెస్ట్

విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న బాలానగర్ డిసిపి శ్రీనివాసరావు, జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ పవన్, ఎస్ఓటి ఇన్‌స్పెక్టర్

కుత్బుల్లాపూర్, డిసెంబరు 16 ప్రభాతవార్త : తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో చట్టవ్యతిరేక కార్యక్రమాలైన గంజాయిని సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారివద్ద నుండి సుమారు కోటి రూపాయల విలువగల గంజాయిని జీడిమెట్ల పోలీసులు, ఎస్ఓటి పోలీసులు స్వాదీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అరెస్టుచేసి రిమాండ్‌కు తర లించిన సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిదిలో చోటు చేసుకుంది. బాలానగర్ డిప్యుటీ పోలీసు కమిషనర్ శ్రీనివాసరావు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఓ లారీ డ్రైవర్‌తో మహారాష్ట్రకుచెందిన మరోలారీ డ్రైవర్ పరియడం స్నేహంగా మారి భారీ ఎత్తున గంజాయి సరఫరాకు రూపకల్పన చేసి అడ్డంగా దొరికిపోయిన సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలానగర్ పోలీసు డిప్యుటీ కమిషనర్ శ్రీనివాసరావు విలేకరుల సమావేశంలో శనివారం వివరాలు వెల్లడించారు. మధ్యప్రదేశ్‌కు చెందిన లారీడ్రైవర్ బాలూఖారే అలియాస్ క్రిష్ణ ఖరే ఆలియాస్ నట్టూ ఖరే లారీ కొనుక్కుని స్వంతంగా పడుపుకఉందామని ఆలోచనను తన స్నేహితుడు మహారాష్ట్రకు చెందిన మరోడ్రైవర్ గోవింద్ గెవిండ్‌పట్టేదార్‌తో తెలిపాడు. ఇద్దరు కలిసి రూ.లు. రెండున్నర లక్షల వ్యయంతో ఒక లారీని కొనుగోలు చేశారు. ఇదేతరుణంలో లారీని తక్కువ సమయంలో ఎక్కువ మొత్తం సంపాదించే గంజాయి వ్యాపారానికి ఉపయోగించాలని కొత్తగా పరిచయమైన ఒరిస్సా రాష్ట్రానికి చెందిన మరో డ్రైవర్ గంజాయి సరఫరాచేసే బల్లూ ఆశకల్పించాడు. దీనితో వీరు ముగ్గురు కలిసి రాజమండ్రి మీదుగా మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్, గుజరాత్ రాష్ట్రం గుండా మహారాష్ట్రకు చేరవేసేందుకు గుజరాత్ రాష్ట్రానికి చెందిన సౌత్ గుజరాత్ కరీర్స్ ట్రాన్‌పోర్టుతో ఒప్పందం కుదుర్చుకున్నారు. దీనిలో భాగంగా రాజమండ్రి హైదరాబాద్ వచ్చిన లారీలో మొత్తం కోటి రూపాయల విలువగల 40 బ్యాగుల గంజాయిని సరఫరా చేస్తున్నారు. జీడిమెట్ల పారిశ్రామికవాడ గుండా గంజాయి సరఫరా అవుతున్నట్లు తెలుసుకున్న జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ పవన్‌తో పాటు స్పెషల్ ఆపరేషన్‌టీమ్(ఎస్ఓటి)పోలీసులు నిఘావేసి లారీని అదుపులోకి తీసుకుని విచారించగా 400కిలోల గంజాయి బట్టబయలైంది. దీనితో సరఫరాలో ప్రత్యక్షంగా భాగస్వాములైన బబ్లూఖారేతో పాటు గోవింద్ పాటిదార్‌లను అదుపులోకి తీసుకుని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. మధ్యవర్తిగా వ్యవహరించిన ఒరిస్సా రాష్ట్రానికి చెందిన బబ్లూ, మహారాష్ట్రకు చెందిన అరవింద్‌లను పట్టుకోవాల్సి వుందని తెలిపారు. ఈమేరకు పెద్దమొత్తంలో గంజాయిని స్వాదీనం చేసుకున్న ఎస్ఓటి పోలీసు అధికారులు, సిబ్బందికి, జీడిమెట్ల పోలీసులను డిసిపి శ్రీనివాసరావు అభినం దించారు. ఈ సందర్భంగా బాలానగర్ పోలీసు డిప్యుటీ కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ అంతరాష్ట్ర గంజాయి సరఫరా చేసే ముఠాను పట్టుకోవడంలో పోలీసులు చూసిన చాకచక్యాన్ని అభినందిస్తూనే ప్రజల్లో కూడా గంజాయి సరఫరాపై ఎలాంటి సమాచారం ఉన్న పోలీసు విభాగం ప్రత్యేకంగా రూపొందించిన ఫోన్‌నెంబరు 7901105423కి సమాచారం అందించాలని సూచించారు. వివరాలను గోప్యంగా ఉంచుతామని సంఘ వ్యతిరేక కార్యక్రమాల నిరోధానికి ప్రజలు పోలీసు యంత్రాంగానికి పూర్తి సహాయ, సహకారాలను అందించినప్పుడే ఉత్తమ సమాజం ఏర్పడుతుందని డిసిపి శ్రీనివాసరావు తెలిపారు.

పట్టుబడిన గంజాయి

తెలంగాణ ఉద్యమకారులను మరిస్తే..

మరో ఉద్యమానికి సిద్ధమవుతాం

- 1969 తెలంగాణ ఉద్యమకారుల హెచ్చరిక
- సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ ప్రజాసమితి సభ

సభలో పాల్గొన్న తెలంగాణ ప్రజాసమితి నాయకులు నీరా కిషోర్,రామారావు, కోల జనార్ధన్ తదితరులు

చిక్కడపల్లి, డిసెంబరు 16 ప్రభాతవార్త: 1969 నాటి ఉద్యమకారులకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో గుర్తింపు రాలేదని వక్తలు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన శాసనభ ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారుల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో వచ్చిందని అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ ప్రజాసమితి పార్టీ ఆధ్వర్యంలో 1969 నాటి తెలంగాణ ఉద్యమకారుల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ప్రజాసమితి రాష్ట్ర అధ్యక్షురాలు నీరా కిషోర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండస్వామి, ప్రధాన కార్యదర్శి సానాఉల్ల, పిఆర్ఓ రామారావు, నాయకులు కోళ్ళ జనార్దన్, సికిందర్, అశోక్‌కుమార్, శ్రీహరి, రామ్‌రెడ్డి, దయానంద్, లక్ష్మయ్య, రాందాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నాటి 1969 ఉద్యమకారులు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. నాటి ఉద్యమకారులకు ఎలాంటి సర్టిఫికేట్లు అవసరం లేకుండానే ఉద్యమకారులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. నాటి గాన ప్రజాసమితి లేకపోతే నేడు తెలంగాణ వచ్చేదేకాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ పునరుద్ధరణ కోసం కృషి చేద్దామని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ద్రోహులకే ప్రాధాన్యత దక్కిందని, నాటి తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యత లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి అయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఉద్యమకారులను మరిస్తే మరో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. మీరా కిషోర్ మాట్లాడుతూ రాష్ట్రంలో తొమ్మిది సంవత్సరాల నియంతపాలన ఈ ఎన్నికల్లో తొలగిపోవడం శుభపరిణామం అని అన్నారు. గత నెల రోజుల కింద తెలంగాణ ప్రజాసమితి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులతో మాట్లాడడం జరిగిందని, ఒక సందర్భంలో ఆ పార్టీవారికే అధికారంలోకి వస్తుందనే నమ్మకం కూడా లేకపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపులో తెలంగాణ ఉద్యమకారులు సంపూర్ణ మద్దతు ప్రకటించారని, మరీ ముఖ్యంగా తెలంగాణ ప్రజాసమితి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పూర్తి మద్దతు ఇస్తామననే విశ్వాసాన్ని కలిగించామన్నారు. ఫలితంగా అధికారంలోకి వచ్చిన వెంటనే 30 రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్‌లు అయిన ఉద్యమకారుల సంక్షేమం, గుర్తింపు కోసం ఒక ప్రత్యేక కమిటీ ఏర్పాటు, వారి సంక్షేమం కోసం ప్రత్యేక కమిటీ వేసి డిమాం డ్ల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి మలిదశ, తొలిదశ ఉద్యమకారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

జెఎన్‌టియులో మెగాజాబ్ మేళాకు భారీ స్పందన

జాబ్ మేళాలో పాలొన్న యువత

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 16, ప్రభాతవార్త : కూకట్‌పల్లి జెఎన్‌టియు యూనివర్సిటీలో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. అనేక ప్రాంతాల నుండి నిరుద్యోగ యువత భారీగా తరలిరావడంతో యూనివర్సిటీ ఆవరణలో పూర్తిగా యువతతో నిండిపోయింది. హైదరాబాద్ లోకల్ వారే కాకుండా హుజూర్నగర్, నల్లగొండ, కోదాడ, తుమ్మలపల్లి, మహబూబాద్, ఖమ్మం, భద్రాచలం, రంగారెడ్డి, అదిలాబాద్ జిల్లాలోని పలు ప్రాంతంలోని యువత ఉద్యోగమేళాలో పాల్గొన్నారు. యూనివర్సిటీ ఎస్ఐటి బిల్డింగ్ ఆవరణలో యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ కట్టా నర్సింహారెడ్డి మెగా జాబ్ మేళాను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు అనేక కంపెనీలు యువతకు ఉద్యోగ అవకాశం ఇవ్వడం కోసం ఒకే వేదికగా ముందుకు రావడం చాలా సంతోషమని అన్నారు. పలు ఐటీ కంపెనీలు అయిన టెక్ మహేందర్ కాగ్నిట్, పేరు గల ఐటి కంపెనీలు అలాగే ఫార్మ్ కంపెనీలు డాక్టర్ రెడ్డీస్, అరెబిందో, హెటిరో లాంటివి అలాగే బ్యాంక్ రంగానికి చెందిన ముత్తుట్ ఫైనాన్స్, యాక్సెస్ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, పలు అనేక రంగాల్లో వారికి అవసరం ఉన్న చిన్న పెద్ద ఉద్యోగస్తులను నియామకం చేసుకోవడం కోసం అనేక శ్రమచేసి గొఎ అవకాశం యువతకు కలిగించారన్నారు. జెఎన్‌టియు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ యువతకు ఇదే మంచి అవకాశం ఒకే దగ్గర అనేక కంపెనీలు వారి వారి ఉద్యోగస్తులను నియామకం చేసుకోవడం వల్ల యువతకు ఆయా కంపెనీల చుట్టూ తిరిగే పనిఖర్చు తప్పుతుందన్నారు. మెగాజాబ్ మేళాకు నగరం నుండే కాకుండా తుమ్మలపల్లి, దూరచిపల్లి, జక్కెపల్లి, సూర్యాపేట, నల్లగొండ, నేరేడుపల్లి, వరంగల్, నిజామాబాద్, మహబూబాబాద్, వనపర్తి పలు నగరాల నుండి యువత ఈ మేళాలో పాల్గొన్నారన్నారు. జాబ్ మేళా డైరెక్టర్ డా.తారా కళ్యాణి, డా.సురేష్ కుమార్ పలు కంపెనీలకు చెందిన సీఈవోలు పాల్గొన్నారు. దాదాపు 65వేల మంది యువత జాబ్ మేళాలో పాల్గొన్నారు.

గత పాలనలో దగాపడ్డ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, నూతన ఎమ్మెల్యే కూనంనేని హామీ

కూనంనేని సాంబశివరావును సత్కరిస్తున్న ఎఐటియుసి నేతలు

సైఫాబాద్, డిసెంబరు 16 ప్రభాతవార్త: గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో దగాపడ్డ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు భరోసా ఇచ్చారు. నియంత కెసిఆర్ పాలనలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల శ్రమను దోచుకోబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కూనంనేని ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకుని ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో శనివారం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్‌లో ఆయనకు ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ అసంఘటిత కార్మికుల సమస్యలను గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, కెసిఆర్ క్రూరమైన అణిచివేత పాలనను అంతం చేయడంలో కార్మికుల పాత్ర అభినందనీయమన్నారు. నియంతృత్వ పాలన అంతమై ప్రజాస్వామ్య పాలన రావడం మంచి శుభపరిణామని సాంబశివరావు చెప్పారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, అసంఘటిత కార్మికుల సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తి వారి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.డి.యూసఫ్, ఎస్.బాల్‌రాజ్, ఉపాధ్యక్షులు బి.చంద్రయ్య, ఏసురత్నం, ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహా, కార్యదర్శులు బి.వెంకటేశం, ఓరుగంటి యాదయ్య తదితరులు సాంబశివరావుకు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువలతో ఘనంగా సత్కరించారు.

మియాపూర్‌లో రూ.20కోట్ల ఖరీదైన శునకం చూసేందుకు ఎగబడ్డ స్థానికులు

కాకాసిన్ షెపర్డ్ జాతికి చెందిన శునకంతో యజమాని సతీష్

హైదరాబాద్, డిసెంబరు 16,ప్రభాతవార్త: అత్యంత ఖరీదైన కాయాసియన్ షెపెర్డ్ జాతి కుక్క నగరంలోని మియాపూర్‌లో కనిపించింది. శనివారం మియాపూర్‌లోని విశ్వపెట్ క్లినిక్‌కు ఆరోగ్యపరీక్షల కోసం శునకాన్ని తీసుకువచ్చారు. బెంగళూరుకు చెందిన ఇండియన్ డాగ్ బ్రీడర్ అసోసియేషన్ అధ్యక్షులు నటుడు సతీష్ ఇటీవల కాకాసిన్ షెపెర్డ్ జాతికి చెందిన శునకాన్ని రూ.20కోట్లకు కొనుగోలు చేశారు. ఆశునకానికి కాడాబామ్ హైదర్ అనే పేరు కూడా పెట్టారు. ఈశునకం సినిమాల్లో నటిస్తుందని ..అంతర్జాతీయ స్థాయిలో అనేకపోటీల్లో పాల్గొని ఇప్పటివరకు 32పతకాలు సాధించిందని యజమానని సతీష్ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో జరిగే డాగ్‌షో కోసం దాన్ని తీసుకువచ్చారు. కాడాబామ్ హైదర్ మియాపూర్‌కు వస్తుందని తెలియడంతో దాన్ని చూసేందుకు స్థానికులంతా ఫోటోలు దిగేందుకు పోటీపడ్డారు. శునకాలను ఇష్టపడే సతీష్‌గతంలోనూ పలుజాతుల కుక్కలను రూ.కోట్లు పెట్టి కొనుగోలు చేశారు. ఆయన దగ్గర ఇప్పటికే రూ.10కోట్ల టిబెటియన్ మస్తిఫ్, రూ.8 కోట్ల అలస్కన్ మలామ్యూట్, రూ.కోటి విలువగల కొరియన్ డోసా మస్తిఫ్ జాతి కుక్కలు ఉన్నాయి.

సూరారం చెరువులో తిష్ఠవేసిన దొంగ

పోలీసుల కళ్లుగప్పి అర్ధరాత్రి పరార్..!



హైదరాబాద్, డిసెంబరు 16 ప్రభాతవార్త సిఎం, మాజీ సిఎం, టీవీ ఛానల్స్ వారు చెరువు దగ్గరికి వస్తేనే బయటికి వస్తానంటూ సూరారం చెరువు మధ్యలో బండరాయిపై కూర్చున్న దొంగ ఎట్టకేలకు పోలీసుల కళ్లుగప్పి పరారయ్యాడు. శుక్రవారం సాయంత్రం నుంచి పోలీసులను ముప్పుతిప్పలు పెట్టిన దొంగ అర్ధరాత్రి సమయంలో అక్కడి నుంచి జారుకున్నాడు. సూరారం పోలీసుల నిర్లక్ష్యం కారణంగా దొంగ తప్పించుకుని పారిపోయాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. కష్టపడిన సొమ్మును దొంగ కళ్లముందే ఎత్తుకెళ్లాడని, పోలీసులు పట్టుకోకుండా అతన్ని వదిలేశారని ఇంటి యజమాని లబోదిబోమంటున్నారు. ఈ ఘటనపై స్పందించేందుకు పోలీసులు నిరాకరిస్తున్నారు. సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని శివాలయనగర్‌లో నందు, నాగలక్ష్మీ దంపతులు ఉంటున్నారు. శుక్రవారం వీరు ఇంటికి తాళం వేసి ఓ ఫంక్షన్‌కు వెళ్లారు. సాయంత్రం 4.30గంటల ప్రాంతంలో వారి రెండో కుమార్తె సాయిజ్యోతి ఇంటికి వచ్చేసరికి గేటుకు తాళం వేసి ఉండగానే ఇంటి తలుపులు తెరచి ఉన్నాయి. అనుమానంతో లోపలికి వెళ్లి చూడగా పడక గదిలో బీరువాలోని వస్తువులు పడేసి ఉండటమే కాకుండా ఓ వ్యక్తి డబ్బులు లెక్కిస్తూ కన్పించాడు. వెంటనే ఆ బాలిక భయపడి దొంగ..దొంగ..అంటూ కేకలు వేసుకుంటూ పరుగు తీసింది. ఆ వ్యక్తి అక్కడి నుంచి తప్పించుకుని పారిపోతుండగా స్థానికులు వెంబడించారు. దీంతో పెద్ద చెరువులోకి దిగి చెరువలోని ఓ బండరాయిపై ఎక్కి కూర్చున్నాడు. ఎస్సై వెంకటేశ్ సిబ్బందితో అక్కడికి చేరుకుని అతన్ని చెరువులో నుంచి బయటకు రమ్మని బతిమాలినా రాలేదు. సిఎం రేవంత్‌రెడ్డి, మాజీ సిఎం కెసిఆర్, టీవీ ఛానల్స్ వారు ఇక్కడికి వస్తేగానీ చెరువులో నుంచి బయటికి వచ్చేదిలేదంటూ తెగేసి చెప్పడంతో నివ్వెరపోవడం పోలీసుల వంతైంది. రాత్రి 12.30 గంటల వరకు పోలీసులు అక్కడే వేచి ఉన్నారు. ఉదయం పోలీసులు, స్థానికులు చూసే సరికి దొంగ అక్కడి నుంచి జారుకున్నాడు. కష్టార్జితం రూ.20వేల వరకూ దొంగ దోచుకుపోయాడని ఇంటి యజమాని నందు వాపోయాడు.

ఈ నెల సుబ్రమణ్య స్వామి మహోత్సవ వేడుకలు : సంతోష్ యాదవ్

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సుబ్రమణ్య స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ సంతోష్ యాదవ్,ధర్మకర్తలు తదితరులు

కంటోన్మెంట్,డిసెంబర్ 16 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం వెస్ట్ మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయంలో ఈ నెల 18వ తేదీన సుబ్రమణ్య స్వామి షష్టి మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఆలయ చైర్మన్ సి. సంతోష్‌యాదవ్, ఈఓ అరుణ కుమారిలు తెలిపారు. శనివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ స్వామి వారి షష్టి మహోత్సవంలో భాగంగా ఈ నెల 18న శ్రీ వల్లి దేవసేన, క్షీరాభి షేకం, చందనా పుష్పాలంకరణ, సాయంత్రం కళ్యాణం, అన్నదానం, 19వ తేదీన పల్లకి సేవా ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు చొల్లేటి రమేశ్, పద్మజా, భాస్కర్, నర్సింగ్‌రావ్, వేణుగోపాల్ చారి, ఎక్స్ అఫిషియో మెంబర్ టీ.రాజేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలి : సి. ఆర్.పి.ఎఫ్.ప్రతినిధులు

అడ్డగుట్ట తల్లుల సంఘం సమావేశంలో ఎం.వి.పౌండేషన్ ప్రతినిధులు

అడ్డగుట్ట, డిసెంబర్ 16 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విదా ర్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు తల్లుల కమిటీ ప్రతినిధులు ప్రతి నెల స్కూళ్లను విజిట్ చేయాలని సి.ఆర్.పి.ఎఫ్ జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మి నారాయణ సూచించారు. శనివారం అడ్డగుట్టలోని బాపూజీ జగ్జీవన్ రావ్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన తల్లుల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులను చైతన్యపర్చేందుకు ప్రభుత్వాలు ఎన్నో మార్పులు తెస్తున్నప్పటికి వాటిని సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు శోభ, రామలీలా, బాలమణి, మహేశ్వరి, పుష్పా, మమతా, ఎం.వి.ఎఫ్. ప్రతినిధులు సువర్ణ, భాగ్య, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

భరత్‌నగర్ వాసులు సమస్యల పరిష్కరిస్తా

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

అల్వాల్, డిసెంబరు 16 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. శనివారం మచ్చబొల్లారం డివిజన్ పరిధిలలోని భరత్ నగర్, కౌకూర్ తదితర ప్రాంతాలులో ఎమ్మెల్యే పర్యటించారు. భరత్ నగర్‌లో మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ సమస్యలను స్థానికులు ప్రస్తావించడం జరిగింది. అపరిష్కృతంగా ఉన్న పనులను పూర్తి చేస్తామని ఈ సందర్భంగా మర్రి ప్రజలకు హామీ ఇచ్చారు. కౌకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత డోలి రమేష్ ఇతరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను అన్ని విధాల ప్రోత్సహించాలి

కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

విజేతకు సర్టిఫికెట్‌ను ప్రధానం చేస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, డిపెంబరు 16 ప్రభాతవార్త : క్రీడాకారులను అన్ని విధాల ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉందని జిహెచ్ఎంసి కౌన్సిల్ విప్,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.ఖేలో ఇండియా తెలంగాణ స్టేట్ ఓపెన్ కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిఫ్ 2023 పోటీలలో మైలార్‌దేవ్‌పల్లికి చెందిన తరుణ్ సంక్లా రెండు బంగారు పతకాలు సాధించి విజేతగా నిలిచారు.తరుణ్ సంక్లాతో పాటు కోచ్ నిఖేష్‌రెడ్డిని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి సన్మానించి అభినంధించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి క్రమశిక్షణ,పట్టుదల ఉంటే భవిష్యత్తులో తమ లక్ష్యాలను సాధించేందుకు సులభతరం అవుతుందని,తన వంతు అన్ని విధాల సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, తలారి చిన్న,చందు నాయక్,శ్రీను నాయక్‌పాల్గొన్నారు.

నెక్లెస్‌రోడ్‌లో ఉత్సాహంగా వాక్‌ఫర్ హెల్త్ రన్

జెండా ఊపిరన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, టిటిఏ ప్రతినిధులు

హైదరాబాద్, డిసెంబరు 16,ప్రభాతవార్త: ప్రతిఒక్కరిని ఆరోగ్యంగా ఉంచడం ప్రభుత్వాలకు అతిపెద్ద సవాలుగా మారిన ఈరోజుల్లో తమ సంస్థ ద్వారా ప్రజల్లో ఆరోగ్య చైతన్యం లక్ష్యంగా 5కెరన్ చేపట్టామని తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టిటిఏ) ఫౌండర్, అడ్వయిజరీ చైర్మన్ పైళ్ల మల్లారెడ్డి తెలిపారు. శనివారం ఉదయం టిటిఏ ఆధ్వర్యంలో 5కెరన్ (వాక్ ఫర్ హెల్త్‌రన్ ఆల్) నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్‌ప్లాజాలో నిర్వహించారు. దీనికి ఎల్‌బినగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈరన్‌లో యువత, విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు అనేక వర్గాల వారు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. టిటిఏ అధ్యక్షులు వంశీరెడ్డి టిటిఏ సేవాడేస్ కోఆర్డినేటర్ సురేష్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ సేవాడేస్ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి తెలంగాణ వ్యాప్తంగా నిర్వమిస్తున్న సేవా కార్యక్రమాల ద్వారా ఆయా ప్రాంతాల్లో గణనీయమైన మార్పు కనిపిస్తుందన్నారు. ప్రవాసభారతీయుల సేవా కార్యక్రమాలతో స్ఫూర్తిని పొంది ఒక్కడున్న దాతలు కూడా ముందుకొచ్చి సేవా కార్యక్రమాలను నిర్వహించగలిగితే తెలంగాణ ప్రభుత్వంతోపాటు సేవా సంస్థల కృషి అభినందనీయం అవుతుందన్నారు. ఈకార్యక్రమంలో సేవాడేస్ కోఆర్డినేటర్ దుర్గా ప్రసాద్, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ కునారవు, ప్రధాన కార్యదర్శి కవితారెడ్డి, కమ్యూనిటీ సర్వీస్ చైర్మన్ పెరుక నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురైన జీహెచ్ఎంసీ స్థలాన్ని అధికారులు రక్షించాలి

లాలాపేట్ సాయిబాబా దేవాలయ కమిటీ చైర్మన్

కబ్జాకు గరైనట్లు వివరాలను వెల్లడిస్తున్న సాయిబాబా ఆలయ అధ్యక్షుడు బాల్‌రాజ్ సేట్, పేపర్ శ్రీను

తార్నాక, డిసెంబర్ 16 ప్రభాతవార్త: కోట్లాది రూపాయల విలువ జేసే జీహెచ్ ఎంసీ పార్కు స్థలాన్ని జీహెచ్ఎంసీ అధికారులు రక్షించడంలేదని పలు మార్లు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడంలేదని లాలాపేట సాయిబాబా దేవాలయ కమిటీ అద్యక్షుడు బాల్‌రాజ్ గుప్తా, పేపర్ శ్రీను, లీగల్ సలహాదారులు ఎల్ఎల్‌బి శ్రీనివాస్ ఆరోపించారు. ఈ మేరకు వారు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ లాలాపేట్‌లోని ఎల్ఐజీ హౌజింగ్ బోర్డు కాలనీలో ఉన్న సాయిబాబా ఆలయం ఉన్న స్థలం సుమారు 783 గజాల స్థలం ఉండాలని అయితే అధికారులు పట్టించుకోకపోవడంతో ఆలయం పక్కన ఉన్న ఒక ఇంటి వారు 50 గజాల మేరకు ఆక్రమించారని ఇటీవల మరో వ్యక్తి కూడా ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నాడని వారు వాపోయారు. కోర్డు కూడా తమకు అనుకూలంగా ఇచ్చిందని స్థలంలో బౌండరీ ఏర్పాటు చేయాలని జీహెచ్ఎంసీకి చెప్పినా వారు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాము హౌజింగ్ బోర్డు ద్వార స్థలాన్ని కొనుగోలు చేశామని ఓ వ్యక్తి చెబుతున్నాడని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్థలాన్ని రక్షించాలని వారు విజ్ఞప్తి చేశారు.

పేదలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయి

ఆప్ కార్యాలయంలో కొనసాగిన వైద్య శిబిరం

సైఫాబాద్, డిసెంబరు 16 ప్రభాతవార్త: ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ చెప్పారు. ఆప్ పలిత రాష్ట్రాలలో అన్ని వర్గాల ప్రజలు విద్య, వైద్యం, విద్యుత్, నీరు అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ మేరకు శనివారం ఆప్ రాష్ట్ర కార్యాలయంలో సీనస్స్ హాస్పటల్స్ సౌజన్యంతో ఉచిత మధుమేహ వైద్యశిబిరాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించింది. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఢిల్లీ , పంజాబ్ రాష్ట్రాలలో కార్పోరేట్ వైద్యాన్ని ప్రభుత్వాలు ఉచితంగా అందిస్తున్నాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య సహాయం పది లక్షలకు పెంచడం అభినందనీయమేనని, కాని మొత్తం వైద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు ఉచితంగా అందజేయాలని కోరారు. సీనస్స్ హాస్పటల్ యాజమాన్యం ఆప్ కార్యాలయంలో ఉచిత మధు మేహ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని రకాల పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్ కోర్ కమిటి సభ్యులు డాక్టర్ హరిచరణ్, బుర్ర రాముగౌడ్, పుట్ట పాండురంగయ్య, ఆఫస, పరిరక్షణ్, జావీద్ షఫీఫ్, హేమజిల్లోజు, నర్సింగ్ యమునాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మూసీనదిలో గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యం

చార్మినార్,డిసెంబరు 16 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ మూసీనదిలో గుర్తు తెలియని ఓ వ్యక్తి మృత దేహం లభించిన సంఘటన హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఎస్ఐ నవీన్ కథనం ప్రకారం.. సిటీ కళాశాల సమీపంలోని మూసినదిలో శు క్రవారం ఉదయం నలభై నుంచి నలభై ఐదు సంవత్సరాలు వయస్సు గల గుర్తు తెలియని ఓ వ్యక్తి మృత దేహం కొట్టుకు వచ్చింది.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గుర్తు తెలియని వ్యక్తి మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని ఉస్మానియా మార్చురిలో భద్ర పరిచారు.మృతి చెందిన వ్యక్తి ముస్లిం అయి ఉండ వచ్చునని పోలీసులు భావిస్తున్నారు.మృతుడికి సంబంధించిన వారు 8712661284,8712660344 ఫోన్ నెంబర్‌ను సంప్రదించారు. హుస్సేనీఆలం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బండ్లగూడ కార్పొరేషన్‌లో జనవరి నుంచి నీటి సమస్య రానివ్వం

జల మండలి జిఎం రవీందర్‌రెడ్డి

బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లోని ఒకటో వార్డులో పర్యటిస్తున్న జల మండలి జిఎం రవీందర్‌రెడ్డి, కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్

నార్సింగి, డిసెంబర్ 16 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో వచ్చే జనవరి నుంచి నీటి సమస్య రాకుండా చూస్తామని జల మండలి జిఎం రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ కోరారు. వెంటనే ప్రకాశ్‌గౌడ్ స్పందించి వెంటనే జల మండలి అధికారులకు ఫోన్ చేసి నీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో శనివారం జిఎం రవీందర్‌రెడ్డి, కార్పొరేటర్ చంద్రశేఖర్‌తో కలిసి ఒకటో వార్డులోని వెంకటేశ్వర కాలనీ, వీకర్ సెక్షన్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ బైరాగిగూడలో 10.లక్షల కె.ఎల్ మంచినీటి రిజర్వాయర్, గంధంగూడలో 20.లక్షల కె.ఎల్ మంచినీటి రిజర్వాయర్‌లు వచ్చే జనవరి నెలలో అందుబాటులోకి వస్తాయని, అప్పటి నుంచి ఈ ప్రాంతాలలో నీటి సమస్య తలెత్తకుండా చూస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు మెరైగన నీటి సరఫరా చేసేందుకు మావంతు శక్తివంచన లేకుండా కష్టపడుతున్నామన్నారు. కార్పొరేటర్ చంద్రశేఖర్ అనేక మార్లు నీటి సమస్యపై మమ్ములను కలిశారని, రిజర్వాయర్ల నిర్మాణం పూర్తయితేనే సమస్య పరిష్కారం అవుతుందని చెప్పామన్నారు. జిఎం పర్యటన పట్ల కార్పొరేటర్ చంద్రశేఖర్ సంతోషంను వ్యక్తం చేశారు. త్వరగా మా ప్రజలెదుర్కొంటున్న నీటి ఎద్దడి సమస్యను తీర్చాలని జల మండలి అధికారులను కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జల మండలి మేనేజర్ నరేందర్, ప్రతినిధులు ఎల్లయ్య, రాములు, స్థానిక నాయకులు తలారి ప్రేమ్ కుమార్, ధన్నాడ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియా-శ్రీలంక దేశాల మధ్య మ్యాజిక్ శిక్షణలో ఒప్పందం

ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న రోహన్‌జయశేఖర, విజయ్‌కాంత్

సైఫాబాద్, డిసెంబరు 16 ప్రభాతవార్త: ఇండియా-శ్రీలంక దేశాలు, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఔత్సాహితులైన యువతకు మ్యాజిక్‌లో శిక్షణ, ప్రదర్శనల నిర్వహణ ఇచ్చేందుకు శ్రీలంక మ్యాజిక్ సర్కిల్, హైదరాబాద్ మ్యాజిక్ సర్కిల్ ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ మేరకు శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాలు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీలంక మ్యాజిక్ సర్కిల్ అధ్యక్షుడు రోహన్‌జయశేఖర, హైదరాబాద్ మ్యాజిక్ సర్కిల్ అధ్యక్షుడు టి.విజయ్‌కాంత్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి మార్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత్, శ్రీలంక దేశాల మధ్య స్నేహ సంబంధాలు మరింతగా మెరుగుపడటానికి ఈ మ్యాజిక్ శిక్షణ కార్యక్రమాలు ఎంతోగానో ఉపయోగపడతాయన్నారు. త్వరలో తెలంగాణలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో శిక్షణా కార్యక్రమాలను ప్రారంభిస్తామని, అత్యంత ప్రతిభ కనబరిచిన యువతకు శ్రీలంక దేశంలో కూడా శిక్షణ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అమెరికన్ తెలుగు సంఘం (టిటఎ) అధ్యక్షుడు వంశీరెడ్డి, రాష్ట్ర కో-ఆర్డినేటర్ డా.ద్వారకానాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల హామీలన్నింటిని నెరవేరుస్తున్నాము

కౌన్సిలర్ లక్ష్మీ ప్రవళిక

నార్సింగి మున్సిపల్ 9వ వార్డులో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కౌన్సిలర్ లక్ష్మీ ప్రవళిక

నార్సింగి, డిసెంబర్ 16 ప్రభాతవార్త : నార్సింగి మున్సిపల్ పరిధిలోని 9వవార్డు ప్రజలకు గత ఎన్నికల సమయంలో తామిచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తున్నామని కౌన్సిలర్ లక్ష్మీ ప్రవళిక కిరణ్ పేర్కొన్నారు. శనివారం తన వార్డు పరిధిలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను అధికారులతో కలిసి ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనం చేసే పనులు పది కాలాల పాటు ప్రజలకు ఉపయుక్తంగా ఉండాలని, నాణ్యతా ప్రమాణాలలో ఎలాంటి లోపం రాకూడదని అధికారులకు సూచించారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడడం లేదని, కుల,మత,రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ముఖ్యంగా మౌళిక వసతులైన తాగునీరు, భూగర్భ డ్రైనేజి, వీధి దీపాలు, సీసీ రోడ్లు, పార్కులు వంటి పనులకు పెద్దపీఠ వేస్తున్నామన్నారు. నాపై ప్రజలు నమ్మకం ఉంచి ఓట్లేసి కౌన్సిలర్‌గా బాధ్యతను అప్పగించారని, ప్రజలిచ్చిన అధికారంతో ఆ ప్రజల ఇబ్బందులను దూరం చేస్తున్నానని లక్ష్మీ ప్రవళిక కిరణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కిరణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బాలసుబ్రహ్మణ్యం గానం అమరం

చిక్కడపల్లి డిసెంబరు 16 ప్రభాతవార్త: భౌతికంగా బాలసుబ్రహ్మణ్యం లేకపయినా ఆయన గానం అమరం చిరంజీవి అని ప్రముఖ గాయకులు నివాళులు అర్పించారు. శనివారం రాత్రి ప్రముఖ సంగీతసంస్థ శ్రీ రామసాంస్కృతిక సంస్థ అధినేత గోర్తి చంద్రశేఖర్ నిర్వహణలో త్యాగరాయగానసభలో విఖ్యాత గాయకుడు బాలసుబ్రహ్మణ్యం తొలిపాట పాడి 57 వసంతాలు గడచిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన అభిమాన గాయకులు స్వర నివాళులు అర్పించారు. గాయనీ గాయకులు సురేఖ, శశికళ, రామాచారి, వినోద్‌బాబు వంటి ప్రముఖ గాయకులుతో పాటు వర్ధమాన గాయకులు సుజాత, సంధ్య, చందన, మహతి, పవన్, ఉమాపతి, డాక్టర్ భరద్వాజ, శ్రీకాంత్, నవీన్, కార్తికేయ తదితరులు మధురమైన పాటలు పాడి శ్రోతలను రసానందంలో ముంచారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమి అధినేత, ప్రముఖ గాయకుడు రామాచారి మాట్లాడుతూ బాలసుబ్రహ్మణ్యం ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేవారన్నారు. తన శిష్యబృందంలోని ప్రతిభనుచూసి ఎన్నో కార్యక్రమాలకు సహకరించారని గుర్తు చేసుకున్నారు. సంఖ్యాశాస్త్రవేత్త దైవజ్ఞశర్మ మాట్లాడుతూ బాలుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గోర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ బాలసుబ్రహ్మణ్యం గాయకునిగా కాక ఉత్తమ వ్యక్తిత్వం కలవారని, తమ సంస్థ ఆయన కోసమే స్థాపించామన్నారు.

ఆటోడ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

బోయిన్‌పల్లి చౌరస్తాలో నిరసన తెలుపుతున్న ఆటో డ్రైవర్లు

కంటోన్మెంట్, డిసెంబర్ 16 ప్రభాతవార్త: మహిళలకు ఉచిత ప్రయాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో తాము ఉపాధి కోల్పోతున్నామని, అందువల్ల ప్రభుత్వం స్పందించి ఆటోడ్రైవర్ల బాధలను గుర్తించి ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆటో యూని యన్ అధ్యక్షుడు అలీమ్ డిమాండ్ చేశారు. శనివారం బోయిన్‌పల్లి చౌరస్తాలో ఆటో డ్రైవర్లు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రా లకు, మండల కేంద్రాల నుంచి గ్రామాలకు వెళ్ళాలంటే ప్రయాణి కులకు ఆటో రిక్షాలు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అయితే మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఉచిత సౌకర్యం ఏర్పాటు చేయడం వల్ల తాము ఉపాధి కోల్పోయామన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయ కులు జహింగీర్, అజయ్, పాషా, అగ్బర్ పాల్గొన్నారు.

అయ్యప్ప మాల ధారణతో ఆధ్యాత్మిక జీవనం

అఫ్జల్‌గంజ్, డిసెంబర్ 16ప్రభాతవార్త: అయ్యప్ప మాల ధారణ అంటనే ఆధ్యాత్మిక జీవనాన్ని అలవర్చుకోవడం జరుగుతుందని బొమ్మరాజు కృష్ణమూర్తి గురుస్వామి పేర్కొన్నారు.అయ్యప్ప భక్తుడిగా 36 సంవత్సరాలుగా అయ్యప్ప మాల ధరించి శబరి యాత్రను చేపడుతున్నట్లు చెప్పారు.శ్రీశ్రీ బ్రహ్మశ్రీ వేణు మాధవ్ శర్మ గురుస్వామి నుంచి స్వీకరించిన శబరిమల యాత్ర నుచేప ట్టారు. శబరిమలై ముఖ్య తాంత్రికులు మురళీనంబూద్రి చేతుల మీదుగా కృష్ణమూర్తి గురుస్వామికి మంత్రదండం (సెంగొల్) ప్రత్యేక పూజలు చేసి అందచేశారు.రెండు సార్లు 18 అడు గుల పడుల పూజలు చేసినట్లు చెప్పారు.అనన్య సామాన్య విష యం కాదన్నారు. అయ్యప్ప స్వాములు ప్రతి యేటా మాలను ధరిస్తున్నారన్నారు.అరిషడ్వర్గాలను జయించడానికి మార్గం అన్నారు.

క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకోవాలి

కంటోన్మెంట్,డిసెంబర్ 16 ప్రభాతవార్త: క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకునేందుకు ప్రతి ఒక్కరు పాల్గొని ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావ్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్‌లు తెలిపారు. ట్వెన్‌సిటీస్ క్రిస్టియన్ టీచర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శనివారం సికింద్రాబాద్ క్లాక్‌టవర్ సమీపంలోని వెస్లీ చర్చిలో నిర్వహించిన వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. క్రైస్తవ సమాజానికి సేవా, దైవిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్ యక్రమంలో రంగారెడ్డి జిల్లా విద్యా శాఖ అధికారి సుసింద్రరావ్, రెవరెండ్ ఫాస్టర్ చిట్టిబాబు, క్రిస్టియన్ ఎంప్లాయిస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వివేకానందనగర్ బస్తీవాసుల ఇళ్ల కూల్చివేతకు హైకోర్టు బ్రేక్

స్టే విధించడంతో బస్తీలో సంబురాలు

చిక్కడపల్లి, డిసెంబరు 16 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్ స్వామి వివేకానందనగర్ బస్తీలో నివాసముంటున్న దళిత కుటుంబాల ఇళ్ళను కూల్చేందుకు అధికారులు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ బస్తీవాసులు హైకోర్టు ఆశ్రయించడంతో కోర్టు స్టే ఇవ్వడం శుభపరిణామం అని బస్తీవాసులు అభిప్రాయపడ్డారు. బస్తీవాసులందరు మూకుమ్మడిగా తెలంగాణ హైకోర్టును ఆశ్రయించడం ఇళ్ళను కూల్చకుండా ద్విసభ్య ధర్మాసనం ఇళ్ళను కూల్చకుండా స్టేవిధిస్తూ ఆదేశాలు జారీ చేసినందని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్ అన్నారు. శనివారం ఈ సందర్భంగా హైకోర్టు స్టే విధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ సంబురాలు జరుపుకున్నారు. 75ఏళ్ళపాటు ఈ బస్తీలో ఉంటున్న వారిని పంపించే ప్రయత్నం చేయడం మంచిది కాదన్నారు. బస్తీవాసుల ఇళ్ళను కూల్చే ప్రశ్నేలేదని, ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. ఈ కుటుంబాలను అన్నివిధాలుగా ఆదుకుంటామని, న్యాయం జరిగే వరకు వారికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు ఎన్.ఎల్లం, ప్రధాన కార్యదర్శి ఎం.బి.కృష్ణ, ఉపాధ్యక్షుడు పి.జాన్, రాజయ్య, రాజు, నందు, నరేశ్, ఆనంద్‌రావు, వసంత్, శ్రావణ్, సాయికిరణ్, భారతి, అన్నపూర్ణ, భాగ్య, కవిత, సునీత, పూజ తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కును చెక్కును అందజేసిన పెద్దాల

కంటోన్మెంట్, డిసెంబర్ 16 ప్రభాతవార్త: కంటోన్మెంట్ అన్నా నగర్‌కు చెందిన కరుణాకర్‌కు మెరుగైన వైద్య ం కోసం ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మాజీ మంత్రి హరిశ్‌రావ్ ఉత్తర్వుల మేరకు మంజూరైన 35 వేల చెకు 8ను శనివారం తెలంగాణ ఉద్యమ నేత పెద్దాల నర్సింహ్మ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సాయిశృతి సంగీత అకాడమి ఆధ్వర్యంలో సంగీత సభ

చిక్కడపల్లి, డిసెంబరు 16 ప్రభాతవార్త: సంగీతరంగంలో శ్రీసాయి శృతి మ్యూజిక్ అకాడమి ఏర్పాటు చేసి 20 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను 23న బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వహించబోతున్నట్లు నిర్వాహకులు వివరించారు. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమానికి అతిథులుగా దూరదర్శన్ సీనియర్ యాంకర్ విజయదుర్గ, కర్ణాటక సంగీత గురువు ప్రఖ్యాజయశ్రీ, ప్రముఖ వ్యక్తిత్వవికాస నిపుణులు ఆకెళ్ళ రాఘవేంద్ర, ఐసీఈయు ప్రధాన కార్యదర్శి జి.తిరుపతయ్య పాల్గొంటారు.ఈ కార్యక్రమంలో భాగంగా అకాడమిలో శిక్షణ పొందిన వారు సంగీత కార్యక్రమాలను నిర్వహిస్తారు.

భార్యతో గొడవ.. ఇంటి నుంచి వెళ్లిపోయిన భర్త

సంజీవరెడ్డి నగర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త : భార్యతో గొడవపడి భర్త ఇంటినుంచి వెళ్ళిపోయిన సంఘటన ఎస్సార్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్స్పెక్టర్ రాంప్రసాద్ రావు తెలిపిన వివరాల ప

బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు నేడు అంకురార్పణ

అల్వాల్, డిసెంబరు 16 ప్రభాతవార్త: నాలుగు శతాబ్దాలు చరిత్ర కలిగిన దేవుని అల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు నేడు ఆదివారం ఆంకురార్పణ జరగనున్నది. ఈ నెలు 17వ తేదీ నుంచి 26 వరకు బ్రహ్మోత్సవాలు సాగుతాయి. బ్రహ్మోత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాటు పూర్తి చేశామని ఆలయ వంశపారంపర్య చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైంచయార్ కార్యనిర్వాహక అధికారి వీరేశం ఓ ప్రకటనలో తెలిపారు. భక్తులు స్వామి సందర్శనకు వేలాది తరలి రానున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వివిధ ప్రభుత్వ విభాగాల సహకారాలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి ఏడాది మహానగరం పరిసర ప్రాంతాలు నుంచే కాకుండా కర్నాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకుని ఒక రోజు పాటు నిద్ర చేయడం ఆనవాయితీగా వస్తోంది. శతాబ్దాలు కాలంగా సాగుతున్న ఈ పరంపరలో బాగంగా ఆలయ ప్రాంగణంలోని కొలనులో భక్తులు స్నానమాచరిస్తారు. బ్రహ్మోత్సవాలులో బాగంగా నెల రోజులు జాతర సాగుతుంది.

ఆన్‌లైన్ చెస్‌టోర్నీలో ఏకాగ్రా చిన్నారుల ప్రతిభ

గెలుపొందిన చిన్నారులతో సందీప్‌నాయుడు, కోచ్ చైతన్య

హైదరాబాద్, డిసెంబరు 16,ప్రభాత వార్త: చెస్ఎరా ఆధ్వర్యంలో అటాకింగ్ సీజన్ 13ఆన్‌లైన్ చెస్ టోర్నమెంట్‌లో తమ అకాడమీ చిన్నారులు ఛాంపి యన్‌లుగా నిలవడం ఆనందంగా ఉందని, ఇప్పటికే అకాడమీ పిల్లలు టాపర్స్‌గా నిలిచినందుకు సంతోషిస్తున్నామని ఏకాగ్రా చెస్ అకాడమీ సిఈఓ సందీప్‌నాయుడు అన్నారు. రాబోయే రోజుల్లో భారతదేశం తరపున పతకాలు సాధించి ,చదరంగం ఆటలో తమ ప్రతిభతో దేశానికి ఖ్యాతి తీసుకువస్తారని కోచ్ చైతన్య అన్నారు. శనివారం జూబ్లీహిల్స్‌గాయత్రీ హిల్స్‌లోని అకాడమీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరల సమావేశంలో అకాడమీ చిన్నారుల విజయాలను వెల్లడించారు. అండర్ 13లో శాశ్వత్ జవార్ ప్రథమ స్థానం, శ్లోకా దండు అండర్ –7విభాగంలో తృతీయ స్థానం సాదించారని తెలిపారు. తక్కువ శిక్షణ కాలంలోనే తమ సృజనాత్మకతో విజయం సాధించడం సంతోషంగా ఉందన్నారు. శాశ్వత్, శ్లోక మాట్లా డుతూ అకాడమీలో ఎన్నో మెళకువలు నేర్పించారని, మరింత శిక్షణతో దేశానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చేం దుకు పోటీ పడతామన్నారు. మరికొందరు విద్యార్థులు తక్కువ పాయింట్లతో మెడల్స్ రాకపోవడంతో ప్రోత్సహక బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో కోచ్‌లు, చైతన్య శీతల్ పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌లో ప్రభుత్వ స్థలాల్లో కొనసాగుతున్న భూ ఆక్రమణలతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సంబంధం లేదు

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసి మాజీ అధ్యక్షుడు కెఎం ప్రతాప్‌గౌడ్

పేట్ బషీరాబాద్, డిసెంబర్ 16, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్‌లో ప్రభుత్వ స్థలాల్లో కొనసాగుతున్న భూ ఆక్రమణలతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎలాంటి సంబంధం లేదని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసి మాజీ అధ్యక్షుడు కెఎం ప్రతాప్‌గౌడ్ అన్నారు. శనివారం జీడిమెట్ల డివిజన్‌లోని కుత్బుల్లాపూర్ గ్రామంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో హైదరాబాద్ పరిసర ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని ఉద్దేశ్యంతో ఆనాడు ప్రభుత్వ శాఖలైన స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ జిల్లాల సంస్థలు చిన్న తరహా పరిశ్రమలకు ప్రభుత్వ స్థలాలను కుత్బుల్లాపూర్‌లో కేటాయించడం జరిగిందన్నారు. ఆనాటి ప్రభుత్వం ఆలోచన పెరుగుతున్న జనాభాకు ఇక్కడ ఉండేవారికి పారిశ్రామిక ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి జలగం వెంగళరావు నాయకత్వంలో ప్రభుత్వ స్థలాలను కేటాయించారన్నారు. ప్రభుత్వం ఏ ఆకాంక్ష ఏ ఆశతో పనిచేస్తుందో దానికి అనుగుణంగా కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. వేలకోట్ల భూమి ఆక్రమనకు గురి అయ్యిందని పేతలకు అంటగట్టిన భూకబ్జా నాయకులు గుర్తించి వారిపై పీడి యాక్ట్ కేసులు నమోదు చేయాలన్నారు. కుత్బుల్లాపూర్ జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయం సమీపంలో హరితహారంలో నాటిన మొక్కలను నరికివేసి అధికారులు పట్టించుకోలేదని ఆ స్థలంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ బోర్డును పీకి వేశారని ఫిర్యాదు చేసిన నేటికి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు.

మోడీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలి

ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మేడి పాపయ్యమాదిగ ఆరోపణ

సైఫాబాద్, డిసెంబరు 16 ప్రభాతవార్త: గడిచిన అసెంబ్లీ ఎన్నికలు సందర్భంగా దండోరా నేత మంద కృష్ణమాదిగ మతోన్మాద పార్టీ బిజెపికి మద్దతు ఇచ్చి మాదిగల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్యమాదిగ ఆరోపించారు. గతంలో 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని బిజెపి ప్రకటించి9 సంవత్సరాలు మాదిగలను మోసం చేసిందని, ప్రధాని నరేంద్రమోదీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ప్రసుత్తం జరుగుతున్న పార్లమెంట్‌లో సమావేశంల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి అమోదించాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా మోదీ వర్గీకరణకు కమిటి వేస్తేమని ప్రకటించడం విడ్డూరంగా ఉందని, నరేంద్రమోదీ, కృష్ణమాదిగ ఇద్దరూ కలిసి మాదిగలను మోసం చేశారని, వర్గీకరణ చేసిన తరువాతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగాలని హెచ్చరించారు. తొమ్మిదిన్నర సంవత్సరాల కెసిఆర్ ప్రభుత్వ పాలనలో మాదిగలకు, మాదిగ ఉపకులాలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక, సంక్షేమం, అభివృద్ధి తదితర రంగాలలో తీరని అన్యాయం జరిగిందన్నారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కావడంతో మాదిగలు ఒక భరోసా, ధైర్యం వచ్చిందని, జనాభా ప్రాతిపదికన మాదిగలకు రెండు మంత్రి పదవులు రావాలని, అయితే దామో దర రాజన ర్సింహకు మంత్రి పదవి ఇచ్చినందున మరొక మంత్రి పదవి ఇవ్వాలని, అలాగే నామినేటేడ్, కార్పోరేషన్‌ల వద్ద వర్గాలలో ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో దండోరా యువసేన అధ్యక్షుడు తిక్కని నవీన్‌రాజ్, గెల్వయ్య పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

FOR SALE
★ HOTSELLER PROPERTY
Villa 3bhk Kollur, Hyderabad E/F in new gated community. 2964 sqft N/E corner plot. Vastu Compliant. Next to ORR. 8500/- per sft. Ph: 8125081250
(Ro.No.39797)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగాపాఠకులకుసూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

కాంట్రాక్ట్ కార్మికులకు తక్షణమే జీత భత్యాలు చెల్లించాలి

కంటోన్మెంట్, డిసెంబర్ 16 ప్రభాతవార్త: కంటోన్మెంట్ సబ్ ఏరియాలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు తక్షణమే జీత భత్యాలు చెల్లించాలని ఏఐటీయూసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి, కాంట్రాక్ట్ కార్మిక యూనియన్ అధ్యక్షుడు ఎం.నరి ్సంహ్మ డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు జీత భత్యాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం కంటోన్మెంట్ బోర్డు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి శానిటరీ, హెల్త్ సూపరిండెంట్లు దేవేందర్, అష్టల్‌లకు వినతిపత్రం అందజేశారు. సబ్ ఏరియాలో 750 మంది కాంట్రాక్ట్ కార్మికులు ఐదు సంవత ్సరాల పాటు విధులు నిర్వహిస్తున్నప్పటికి జీత భత్యాలు చెల్లించడంలో జాప్యం చేయడం సరైందికాదన్నారు.

మధాపూర్ హైటెక్స్‌లో ఈనెల జరిగే పెటెక్స్ ఎక్స్ పో షోలో జంతువులు, పక్షలతో ప్రదర్శన నిర్వహించి మీడియాతో మాట్లాడుతున్న నిర్వహకులు

రేపు నగరానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ఆరు రోజులు నగరంలో బస

ప్రథమ పౌరురాలు విడిది కోసం

సర్వాంగ సుందరంగా రాష్ట్రపతి నిలయం

ప్రకృతి సౌందర్యం రాచరిక

వైభవం బొల్లారం రాష్ట్రపతి నిలయం

అల్వాల్, డిసెంబరు 16 ప్రభాతవార్త: దేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నగరానికి విచ్చేయనున్నారు. ఈ నెల 18 నుంచి 23 వరకు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలలో బస చేస్తారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో నిలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రకృతి సౌందర్యం ఔషద నక్షత్ర ఉద్యావనాలు నీటి ఫౌంటేన్‌లు దశాబ్ధాం నాటి నాటు భావి నైపుణ్యతకు రాజ ఠీవికి చరిత్రకు దర్పణంగా నిలుస్తుంది రాష్ట్రపతి నిలయం. అహ్లాదకరమైన వాతావరణం ప్రతి ఒక్కరిని కట్టిపడేస్తుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. శీతాకాల విడిదికి వచ్చే రాష్ట్రపతులు కుటుంబ సమేతంగా బస చేయడానికి అమితాసక్తిని కనపరుస్తారు.1860లో నిర్మించిన రాజప్రసాదంలో ఎన్నో విశేషాలు వింతలు. నిజాముల నిర్మాణ కౌశలతకు నిలువెత్తు సాక్షం ఇది. భవనం నిర్మాణంలో అప్పటి ఇంజనీరింగ్ నైపుణ్యం అడుగడుగునా కనపడుతుంది. చారిత్రాత్రకమైన భవనాన్ని పౌరులు ప్రతి ఒక్కరూ తిలకించాల్సిన అవసరం ఉంది.

చారిత్రక నేపథ్యం: 1860 సంవత్సరంలో నిజాం నజీర్ ఉద్ దావ్లా విశ్రాంతి మందిరంగా ప్రస్తుత రాష్ట్రపతి నిలయాన్ని నిర్మాణం చేశారు. అనంతరం బ్రిటీషర్ల రెసిడెంట్‌గా ప్రఖ్యాతి గాంచింది. సైనిక విభాగాలు బొల్లారం పరిసరాలులో కొలువు తీరిన నేపథ్యంలో సైనిక ఉన్నతాధికారులు ప్రధాన ఆవాసంగా మారింది. 1948లో నిజాం స్టేట్ భారతదేశంలో విలీనమైన తరువాత దక్షిణాది రాష్ట్రాలకు రాష్ట్రపతి నిలయంగా వెలుగులోకి వచ్చింది. నిలయంలో ప్రత్యేకంగా దర్బార్ హాల్, డైనింగ్ హాల్, మోర్నింగ్ రూమ్, సినిమా హాల్‌తో పాటుగా మరో ప్రత్యేక ఆకర్షణ డైనింగ్ హాల్. డైనింగ్ హాల్ నుంచి వంట గది వరకు భూగర్భ మార్గం ఉంటుంది. వంట గది నుంచి నేరుగా ఆహార పద్దార్థాలు రాష్ట్రపతి డైనింగ్ హాల్‌కు తీసుకుని వచ్చే మార్గం ఇది. 158 సంవత్సరాలు నాటి ఇంజనీరింగ్ నైపుణ్యానికి ఈ మార్గం సాక్షంగా నిలుస్తుంది. భవన నిర్మాణం సందర్భంగా ఏర్పాటు చేసిన నాటు భావి ఇప్పటికి సేవలు అందిస్తోంది. భావిలో ఇప్పటికి నీళ్ళు పుష్కలంగా ఉండడం విశేషం. భావిని అప్పట్లో స్విమ్మింగా పూల్‌గా కూడా వాడుకునే వారట.

ఔషద, నక్షత్ర ఉద్యానవనాలు: ప్రకృతి ప్రేమికులను మంత్ర ముగ్ధులను చేసే వాతావరణంలో ఔషద, నక్షత్ర ఉద్యాన వనాలు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయి. భారతీయ ఆయుర్వేద శాస్త్రంలోని 116 ఔషద మొక్కలకు ప్రత్యక్షంగా ఇక్కడ చూసే అవకాశం ఉంది. 2009 సంవత్సరంలో ఔషద ఉద్యానవాన్ని ఏర్పాటు చేశారు. సర్పగంధ, కలబంద, సిట్రోనెల్లా, లెమన్ గ్రాస్, కోరియండర్, శ్యాండల్ ఉడ్, రబ్బర్ రోజ్, జాస్మిన్, కల్‌మేగ్, తులసి, ఖస్, జెరినాయమ్ తదితర ఔషద మొక్కలు ఉన్నాయి. ఔషద ఉద్యానవనం వైపు అడుగులు వేసే కొద్ది మొక్కలు సువాసనలు తాకుతూ ఉంటాయి. అరగంట పాటు ఉద్యాన వనంలో సమయాన్ని గడిపినట్లయితే ఔషదాలు సువాశనలకు శరీరంలోని కొన్ని రోగాలు నయం అవుతాయనడంలో ఎటువంటి సందేహం లేదు. తెలంగాణా మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు ఆధ్వర్యంలో రాష్ట్రపతి భవన్ మురియు నేషనల్ మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు సంయుక్తంగా ఔషద ఉద్యాపవనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. హిందూ సనాత ధర్మాలు వేధాలులో ఉన్న నక్షత్రాలకు సంబంధించి ఉద్యానవనాన్ని నక్షత్ర వాటిక పేరిట 2015లో అప్పటి రాష్ట్రపతి ప్రణభ్ ముఖర్జీ ప్రారంభించారు. నక్షత్రాలు పేర్లుతో 27 రకాలు మొక్కలు ఉద్యానవనంలో తిలకించవచ్చు.

ఫ్రూట్ గార్డెన్: రాష్ట్రపతి నిలయంలోని 35 ఎకరాలులో ఫ్రూట్ గార్డెన్ ఏర్పాటు చేశారు. 4500 రకాలు వివిధ పళ్ళు మొక్కలు ఇక్కడ ఉన్నాయి. మామిడి, సపోట, అమ్లా, జామకాయి, సీతాఫల్, కొబ్బరి మొక్కలు అధికంగా ఫ్రూట్ గార్డెన్‌లో ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఫ్రూట్ గార్డెన్‌లో పండిన పళ్ళను విందులో ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. రాష్ట్రపతి స్వయంగా వాటి రుచిని చూస్తారు. పళ్ళు మొక్కలను ప్రత్యేక శ్రద్ధతో పెంచడం జరుగుతుంది.

స్కూల్‌లో మెగా కెరీర్ గైడెన్స్ అండ్ స్కాలర్‌షిప్ ఫెస్ట్

జీడిమెట్ల, డిసెంబర్ 16, ప్రభాతవార్త : కీసరలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో శనివారం మో కెరీర్ గైడెన్స్, స్కాలర్‌షిప్ ఫెస్ట్ ఘనంగా జరిగింది. పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్‌లోని 700మందికి పైగా విద్యార్థులు 21వ శతాబ్దపు నైపుణ్యాలు, ప్రస్తుత జెన్ జెడ్ నుంచి విశ్వవిద్యాలయాల అంచనాలను అందుకునేందుకు సరైన గైడెన్స్ ఈ ఫెస్ట్ ద్వారా అందుకున్నారు. దేశంలోని వివిధ మూలల నుంచి పది గౌవరప్రదమైన విశ్వవిద్యాలయాలు, విద్య ఆవశ్యకతను సూచిస్తూ, అమూల్యమైన అంతర్దృష్టులను అందిస్తున్నారు. ఇంటరాక్టివ్ సెషన్‌లు విద్యా సంస్థలు, ప్రస్తుత తరం యొక్క ఆకాంక్షల మధ్య వారధిగా పనిచేశాయి. జెన్ జెడ్ విద్యార్థుల నుంచి విశ్వవిద్యాలయాలు ఏమి ఆశిస్తున్నాయనే దానిపై మంచి అవగాహనను పెంపొందించింది పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా జరిగి ఈ మెగా ఫెస్ట్. పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీలత చన్నా ప్రగడ మాట్లాడుతూ తమ దూరదృష్టితో ఇంతటి ప్రభావంతమైన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్, పల్లవి గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ మల్కా కొమరయ్య, డైరెక్టర్ సుశీల్ కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సుశీల్ కుమార్ మాట్లాడుతూ కొత్త యుగం విద్యార్థులను అద్భుతమైన భవిష్యత్తు దిశగా ప్రయాణించేందుకు అవసరమైన మార్గనిర్దేశ్యం చేశారు. ఆధునిక ప్రపంచంలోని సంక్లిష్టతలను నావిగేట్ చేయడానికి అవసరమైన విభిన్న నైపుణ్యాలను పొందడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి

భారతీయ ఓబిసి సమాఖ్య



అజయ్‌సింగ్‌యాదవ్‌కు వినతిపత్రం ఇస్తున్న కోటేశ్వర్‌రావు, వెంకటేశ్వర్‌రావు, యాదగిరి తదితరులు

హైదరాబాద్, డిసెంబరు 16,ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారెంటీలతోపాటు ఇచ్చిన అన్నిహామీలను నెరవేర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని భారతీయ ఓబిసి సమాఖ్య జాతీయ అధ్యక్షులు కే.కోటేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి ఆనంచిన్ని వెంకటేశ్వర్‌రావు, దక్షిణాధి రాష్ట్రాల కన్వీనర్ పాశం యాదగిరిలు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం ఢిల్లీలో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఓబిసి విభాగం చైర్మన్ హర్యానా రాష్ట్ర మాజీ ఆర్థికమంత్రి కెప్టెన్ అజయ్‌సింగ్ యాదవ్‌తో ఏఐసిసి కార్యాలయంలో సమావేశమై పలుఅంశాలపై చర్చించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు, నిరుద్యోగులు, విద్యావంతులు, ప్రభుత్వ ఉద్యోగులు పేద రైతు కూలీలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు. కావున ఇచ్చిన హామీలను నెరవేర్చడంతోపాటు విద్యార్థులకు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్‌ను చెల్లించడంతోపాటు, కళాశాలలు, ప్రైవేట్‌పాఠశాలలు, ప్రైవేట్ యూనివర్సిటీల్లో బిసి,ఎస్సీ,ఎస్టీ ంరిజర్వేషన్ల ప్రకారం 50శాతం భర్తీచేయాలని అందుకు చట్టాన్నితేవాలన్నారు. అలాగే కులగణన కుటుంబసర్వే, స్థానిక ఎన్నికల్లో సామాజిక రిజర్వేషన్లు, నియోజకవర్గాల వారీగా ఉద్యోగాల భర్తీ, ప్రభుత్వ యూనివర్సీల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల కన్వీనర్ శివనారాయణ, యువి సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మెమోరియల్ ట్రస్ట్ ద్వారా అన్నదానం

అన్నదానం చేస్తున్నారు.మున్ముందు మరిన్ని సేవలు చేయనున్నట్లు తెలిపారు.

గన్‌ఫౌండ్రి,డిసెంబర్ 16 ప్రభాతవార్త: టిఎన్‌జిఓ యూనియన్, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎం.ఎన్.జె క్యాన్సర్,నీలోఫర్ ఆసుపత్రి వద్ద రోగులకు సహాయకులకు డాక్టర్,సేవరత్నా, టి.ఎన్.జి.ఓ అధ్యక్షులు ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీ అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్య నిర్వాహకఅధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్,ఉపాధ్యక్షులు కుర్రాడు శ్రీనివాస్, వైధిక్ శాస్త్రి,బి.శంకర్,చంద్రశేఖర్,ముఖీం ఖురేషి, అబ్దుల్ ముజీబ్,ఈఎస్ఐ రాజ్‌కుమార్,పి.ఆర్.ఓ మహమ్ముద్ వహీద్ తదితరులు పాల్గొన్నారు.పేదవారికి ఆసుపత్రిలో

వీధి కుక్కల పట్టివేత

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 16, ప్రభాత వార్త: వీధి కుక్కల నివారణకు కుటుంబ నియంత్రణ చేయిస్తున్నట్లు పోచారం మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలో వీధి కుక్కలను బ్లూ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం పట్టుకున్నట్లు తెలిపారు. మున్సిపల్ సిబ్బంది సహకారంతో అన్నోజిగూడలోని సాయి నగర్ కాలనీ, శ్రీ లక్ష్మీనర్సింహా కాలనీ, సత్యసాయి నగర్ తదితర కాలనీల్లో పర్యటించి 16 కుక్కలను పట్టుకున్నట్లు తెలిపారు. వీధి కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తూండటంతో చిన్న పిల్లలతో పాటు సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE CCC, AT HYDERABAD
I.A. No. 1690 of 2009
IN
OS.No. 1921 of 2006

Between:
Smt. G. Jaya Rani
...Petitioner/Plaintiff
And
Sri. Jamalpur Ramlaxmaji & 2 others
...Respondents/Defendants

To,
1. Shafiur Rahman S/o Khaleel ur Rahman, Aged about 35 years, Occ: Private Employee, R/o H.No. 19-2-369/17, 82/SRT, Chandulal Baradari, Charminar, Hyderabad-500053.
2. Shaik Chand S/o late Shaik Yousuf, Aged about 51 years, Occ: Business, R/o H.No.18-1-450, Phoolbagh, Hyderabad-500053.
3. Syed Riyaz S/o Syed Isaq, Aged about 42 years, Occ: Agriculture, R/o H.No.2-47-1, Pothugal Village, Shabad Mandal, Ranga Reddy District.

Please take Notice that you are arrayed as respondent No.7, 8 and 10 respectively in the above matter. Therefore, you are hereby summoned by the Hon'ble Court to appear in the Court on **22.12.2023** either in person or through the counsel in the court of the Hon'ble V Senior Civil Judge, City Civil Court, Chattabazar, Hyderabad without fail to protect your interest.

//By Order of the Court//

Sd/- YADAIAH JETTI,
P. SAI PRIYANKA
Advocates
H.No: 8-1-136/A/34C, Maruthi Nagar Colony, Shaikpet, Hyderabad-500081.
Counsels for Petitioners
Cell: 98489 33627

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NEAR NEILOFER HOSPITAL, RED HILLS, HYDERABAD. DISPUTE NO.58 OF 2023.

Between:-
M/s. Saptavandana Chits & Finances Pvt. Ltd., ...Disputant.
And
Sri. K. Mahesh Goud & Others ...Opponents

1. Sri. Kotra Mahesh Goud, S/o. K. Krishnaiah Goud, Aged about 36 Yrs., Occ: Real Estate Business, O/o. Flat.No.311, Blue Bells Apartments, Chintal Kunta, Behind Narayana College, Hyderabad. R/o. H.No.15E-114(Plot.No.144) FCI Colony, Vanastalipuram, Hyderabad.(AADHAR NO.859379639600), (PAN NO.AZIPIC3997K)
2. Sri. Mahammad Manafees, S/o. Abdul Saleem, Aged about 48 Yrs, R/o. H.No.20-150A, Venkateshwara Colony, Achampet, Nagarkurnool District, T.S.(Expired).
3. Sri. Balagam Madhusudhan Goud, S/o. B.Laxminarayana, Aged about 48 Yrs, Occ: Govt. Employee as Forest Section Officer, O/o. The Forest Divisional Officer Amrabad, Achampet (M), Nagakurnool District, TS. R/o. H.No.17-1-391-T-154, Saraswathinagar, Road No.4, Sreenilayam, Saidabad, Hyderabad. (AADHAR NO. 221606733994), PAN NO.BRBPB2301J)
4. Sri. Navari Srinivas Reddy, S/o. N. Sathi Reddy, Aged about 40 Yrs., Occ: Business, M/s.Srinivasa Coloum Boxes Supplier, R/o. Plot.No.1066/A, Vinayaka Hills, Phase-II, Road.No.12, Opp: ARKA International School, Badangpet. L.B.Nagar, MCH, Almasguda, Hyderabad. (AADHAR NO. 602802047892), (PAN NO. AFMPN5376D) ....OPPONENTS

Whereas the above named Disputant the above claim petition filed against you, for recovery of **Rs.17,39,152/-.** The above claim petition is posted to dated **19-01-2024** for your appearance. You are hereby Notice to appear either in person or through pleader with your defence if any at 11.00 A.M. On the above said date before the Hon'ble Deputy Registrar of Chits, failing which the above said claim petition will be heard and determined exparte.

"BY ORDER"
(ARBITRATOR AND DISTRICT/ DEPUTY REGISTRAR OF CHITS)
A. LAVAN KUMAR, Advocate
#408, Swapnalok Complex, S.D.Road, Secunderabad.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NEAR NEILOFER HOSPITAL, RED HILLS, HYDERABAD. DISPUTE NO.59 OF 2023.

Between:-
M/s. Saptavandana Chits & Finances Pvt. Ltd., ...Disputant.
And
Sri. T. Srinivas& Others ...Opponents

1. Sri. Thimmapuram Srinivas, S/o. T.Mahabub Aged about 39 Yrs., Occ: Business R/o. Plot. No113 HNo.15-E-113, New Madhura Nagar Colony Almasguda, Near Sri Hills Colony, phase-II, Road No,3 Sector, D&E RR Dist.(AADHAR NO.362332746270), (PAN.NO.AGRPT3744R)
2. Sri. Bonda Narsing Rao, S/o. B. Ramaiah Aged about 53Yrs., Occ: Record Asst, APSR High School (govt) Gaddiannaram, Hyderabad, R/o. H.No. 16-1-17/13, Saidabad Near, New PS Back Side, Hyderabad. (AADHAR NO. 875578873513) (PAN NO.BDOPR7557P)
3. Sri. Jarige Anjaneyulu, S/o J.Lachaiah Aged about 36 Yrs. Occ: SGT MPP School Chandradhan village, Thalakonda Pally Mandal, RR. Dist. R/o. H.No Plot No19, North Part Vijayalaxminagar Colony, Nadargul Villege Vaikuntapuram Road No4 Near MVSR Engineering, College, RR Dist.(AADHAR NO.602405804382) PAN NO.AVMPJ7379N).
4. Sri Chinta Siddaih, S/o CH. Subba Rayudu Age about 44 Yrs., Occ: Business Siddaiah Constructions, Plot No 25, Madhura Nagar Colony Almasguda- BN Reddy Nagar RR Dist. R/o. H.No.5-9-0006, Sri Hills Colony Phse II Road No.4 Sector D&E Near New Madhuranagar Colony Almasguda, Badangpet. R.R. District.
5. Sri. Sukkameti Mahender Reddy, S/o S. Laxma Reddy Age about not known, Occ; Private Employee. R/o HNo. 8-8-176, Green Park Colony, Road No14. Karmanghat, Near Yeshoda Nursing Home, Hyderabad. ....OPPONENTS

Whereas the above named Disputant the above claim petition filed against you, for recovery of **Rs.13,03,363/-.** The above claim petition is posted to dated **19-01-2024** for your appearance. You are hereby Notice to appear either in person or through pleader with your defence if any at 11.00 A.M. On the above said date before the Hon'ble Deputy Registrar of Chits, failing which the above said claim petition will be heard and determined exparte.

"BY ORDER"
(ARBITRATOR AND DISTRICT/ DEPUTY REGISTRAR OF CHITS)
A. LAVAN KUMAR, Advocate
#408, Swapnalok Complex, S.D.Road, Secunderabad.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NEAR NEILOFER HOSPITAL, RED HILLS, HYDERABAD. DISPUTE NO.74 OF 2023.

Between:-
M/s. Saptavandana Chits & Finances Pvt. Ltd., ...Disputant.
And
Sri. N. Satyanarayana & Others ...Opponents

1. Sri. N.Satyanarayana, S/o. N.Itikalu, Aged about 58 Yrs., Occ: Business, Kirana & General Store, North Lalaguda, Near Rly.Station, Secunderabad. R/o. Plot.No.40, Shivanand Nagar, RTC Colony, Moulali, Secunderabad. (AADHAR NO.403396841749 & PAN NO.AOWPN3217J).
**2.

ప్రధాన రహదారిపై అక్రమ పార్కింగ్ : పట్టించుకోని పోలీసులు

ఉప్పల్ అమీనా కాంప్లెక్స్ వద్ద ఉన్న హోటల్ ముందు రోడ్డుకు అడ్డంగా వాహనాలు పార్కు చేసిన దృశ్యం.

ఉప్పల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అక్రమ పార్కింగ్ వాహనదారులకు తలనొప్పి వ్యవహారంగా తయారైంది. హబ్సిగూడ నుంచి ఉప్పల్‌కు వచ్చే రహదారిలో అమీనా కాంప్లెక్స్ వద్ద ఉన్న ఒక హోటల్ ముందు అక్రమంగా రోడ్డును ఆక్రమించి వాహనాలు పార్కింగ్ చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. నిత్యం వేలాది వాహనాలు ప్రయాణించే ఈ రహదారిలో వాహనాల పార్కింగ్ కోసం ఎటువంటి సౌకర్యం లేకుండానే హోటళ్లు, రెస్టారెంట్లకు జిహెచ్ఎంసి అధికారులు అనుమతి ఇస్తున్నారు. హోటల్ నిర్వహకులు పార్కింగ్ కోసం ఎటువంటి సదుపాయం లేకుండానే నడిపిస్తున్నారు. ఇదే క్రమంలో హోటల్‌కు వచ్చే భోజన ప్రియులు తమ వాహనాలను రోడ్డుపైనే నిలిపి వెళుతున్నారు. దీంతో ఈ రహదారిలో నిత్యం ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతుంది. ఇదేప్రాంతంలో ఉన్న ఒక బిర్యానీ హోటల్‌ముందు కూడా ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ఇదేతంతు సాగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదు. స్థానికంగా ఉంటున్న కొందరు బడాబాబులు ఈ హోటల్ నిర్వహకులతో కుమ్మకై అధికారులపై వత్తిడి తీసుకుని వస్తున్నట్లు సమాచారం.అధికారులు స్పందించి ఈ హోటల్స్ అనుమతి రద్దు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రిన్సిపాల్ హనుమంతరావు

సైదాబాద్, డిసెంబర్ 16 ప్రభాతవార్త: సైదాబాద్‌లోని మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం పూర్వవిధ్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. మాతృశ్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కె.పి.శ్రీనివాసరావు, కార్యదర్శి ఎం.కృష్ణకుమార్, కోశాధికారి జె.సుధాకర్, ఎంఇసిఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. హనుమంతరావులు ముఖ్య అతిథులుగా హాజరై పూర్వ విధ్యార్థుల సమ్మేళనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ కె.పి.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమంతరావులు మాట్లాడుతూ ఇంజనీరింగ్ పూర్తి చేసుకుని వెళ్లిన ఎంఇసిఎస్ విధ్యార్థులు సమాజంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. పూర్వ విధ్యార్థులు తమ జూనియర్స్‌కు మార్గదర్శకులుగా నిలవాలన్నారు. సమ్మేళనానికి హాజరైన పూర్వ విధ్యార్థులు తమ ఆలోచనలను, అనుభవాలను, వృత్తి నైపుణ్యాలను జూనియర్స్‌తో పంచుకున్నారు. ఎంఇసిఎస్ మ్యూజిక్ క్లబ్ విధ్యార్థుల సంగీత కచేరి ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో హెచ్ఓడిలు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

అజంపుర డివిజన్‌లో వేగవంతంగా అభివృద్ధి పనులు : ఎంఐఎం నాయకుడు అబ్రార్

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న అబ్రార్ తదితరులు

మలక్‌పేట, డిసెంబర్ 16 ప్రభాతవార్త : అజంపుర డివిజన్‌లో వేగవంతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు డివిజజన్ ఎంఐఎం నాయకుడు అబ్రార్ తెలిపారు. అజంపుర డివిజన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో ఇప్పటివరకు పలు అభివృద్ధి పనులు చేపట్టడడం జరిగిందన్నారు. త్వరలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడడానికి వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు మల్లికార్జున్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాన్ని అధికారులు రక్షించాలి : సాయిబాబా ఆలయ కమిటీ

కబ్జాకు గురైనట్లు వివరాలను వెల్లడిస్తున్న సాయిబాబా ఆలయ అధ్యక్షుడు బాల్‌రాజ్ సేట్, పేపర్ శ్రీను

తార్నాక, డిసెంబర్ 16 ప్రభాతవార్త: కోట్లాది రూపాయల విలువజేసే జీహెచ్ ఎంసీ పార్కు స్థలాన్ని జీహెచ్ఎంసీ అధికారులు రక్షించడంలేదని పలుమార్లు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడంలేదని లాలాపేట సాయిబాబా దేవాలయకమిటీ అధ్యక్షుడు బాల్‌రాజ్ గుప్తా, పేపర్ శ్రీను, లీగల్ సలహాదారులు ఎల్ఎల్‌బి శ్రీనివాస్ ఆరోపించారు. ఈ మేరకు వారు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలేకరులసమావేశంలో మాట్లాడుతూ లాలాపేట్‌లోని ఎల్ఐజీ హౌజింగ్ బోర్డు కాలనీలో ఉన్న సాయిబాబా ఆలయం ఉన్న స్థలం సుమారు 783 గజాల స్థలం ఉండాలని అయితే అధికారులు పట్టించుకోకపోవడంతో ఆలయం పక్కనున్న ఒక ఇంటి వారు 50 గజాల మేరకు ఆక్రమించారని ఇటీవల మరో వ్యక్తి కూడా ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నాడని వారు వాపోయారు. కోర్టు కూడా తమకు అనుకూలంగా ఇచ్చిందని స్థలంలో బౌండరీ ఏర్పాటు చేయాలని జీహెచ్ఎంసీకి చెప్పినా వారు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాము హౌజింగ్ బోర్డు ద్వార స్థలాన్ని కొనుగోలు చేశామని ఓ వ్యక్తి చెబుతున్నాడని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్థలాన్ని రక్షించాలని వారు విజ్ఞప్తి చేశారు.

రహదారుల నిర్మాణం వల్ల ఇబ్బందులు లేకుండా చూడాలి: మేయర్ పారిజాత

రోడ్ల నిర్మాణాలను పరిశీలించి సమస్యలు తెలుసుకుంటున్న పారిజాత

సరూర్‌నగర్, డిసెంబర్ 16 ప్రభాతవార్త: రహదారుల నిర్మాణం వల్ల వాహనదారులకు, స్థానిక ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అధికారులకు సూచించారు. కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడ 24, 25 డివిజన్లలో జరుగుతున్న సిసి రోడ్డు పనులను శనివారం ఆమె అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పనుల పరిశీలన చేసిన ఆమె మాట్లాడుతూ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి, మాజీ సర్పంచ్ ముత్యాల కృష్ణ, అల్మాస్‌గూడ నాయకులు రామిడి శూరకర్ణారెడ్డి, బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, సామ భాస్కర్‌రెడ్డి, కార్పొరేషన్ ఎఇ వినీల్ గౌడ్, స్థానిక కాలనీలవాసులు పాల్గొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్నత స్థానాల్లో ఎంవిఎస్ఆర్ విద్యార్థులు: ప్రిన్సిపాల్

కాలేజీ మొదటి బ్యాచ్ విద్యార్థి సుబ్రమణ్యంను సన్మానిస్తున్న ప్రిన్సిపల్ కనకదుర్గ

సరూర్‌నగర్, డిసెంబర్ 16 ప్రభాతవార్త: 42సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర గల ప్రఖ్యాత ఎంవిఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారని కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కనకదుర్గ, వైస్ ప్రిన్సిపాల్ ఎస్జిఎస్ మూర్తిలు అన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలల్లో ఒకటైన నాదర్‌గుల్ ఎంవిఎస్ఆర్ కాలేజీలో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, ఆచార్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన వారు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల సుదీర్ఘ చరిత్ర గల కాలేజీలో చదివిన ఎంతో మంది విద్యార్థులు నేడు మన దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలలో వివిధ హోదాల్లో పనిచేస్తూ విశిష్ట సేవలు అందిస్తున్నారని వెల్లడించారు. పూర్వ విద్యార్థులు నేడు ఉన్నత శిఖరాల్లో ఉండడం కాలేజీకి గర్వకారణమని వారన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలలో 3వ శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరపడం సంతోషకరమని వారు తెలిపారు. కళాశాలలో పని చేస్తున్న పూర్వ విద్యార్థులతో పాటు పలువురు తమ పూర్వ స్మృతులను నెమరేసుకున్నారు. కాలేజీ మొదటి బ్యాచ్ పూర్వ విద్యార్థి అయిన ప్రొఫెసర్ కెవిఆర్‌కె సుబ్రమణ్యం అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ప్లేస్‌మెంట్స్, అడ్మిషన్స్ డీన్ ప్రొఫెసర్ ప్రసన్నకుమార్, వివిధ విభాగాల హెచ్ఓడిలైన ప్రొఫెసర్లు సూర్యనారాయణ, కామేశ్వర్‌రావు, గోపాలకృష్ణ, శ్రీనివాస్ శర్మ, డివిఎం చారి, నమశ్శివాయ, పూర్వ ఆచార్యులు అచ్యుత్ రావు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు సుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి జానయ్య, వైస్ ప్రెసిడెంట్ ఎస్‌వి నర్సింహారావు, వివిధ విభాగాల్లో పని చేస్తున్న పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

యువత అంబేద్కర్, జ్యోతిరావు పూలేను స్ఫూర్తిగా తీసుకోవాలి

భూమి పూజలో పాల్గొన్న నాయకులు

హయత్‌నగర్, డిసెంబర్ 16 ప్రభాతవార్త: యువత డా.బి.ఆర్.అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావుపూలేల అడుగు జాడల్లో నడిచి వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర నాయకులు ఆందోజు రవీంద్రాచారి, ముత్యాల యాదిరెడ్డి అన్నారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూర్ గ్రామం 12వ వార్డు పరిధిలోని రావినారాయణరెడ్డి కాలనీలో కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ ఆధ్వర్యంలో అంబేద్కర్, జ్యోతిరావుపూలే విగ్రహాల ఏర్పాటు కోసం శనివారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంబేద్కర్, పూలేలు దళిత, బహుజనుల అభివృద్ధి కోసం ఎంతో కృషిచేశారని కొనియాడారు. సమాజంలో అసమానతలను తొలగించాలని పోరాటం చేశారని గుర్తుచేశారు. నేటి యువత వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఇరువురు మహనీయుల విగ్రహాల ఏర్పాటుకోసం కౌన్సిలర్ లక్ష్మణ్ తీసుకున్న నిర్ణయాన్ని కాలనీవాసులంతా స్వాగతించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ హరిసింగ్‌నాయక్, నాయకులు చిర్రశేఖర్, చిలుకూరి పుల్లయ్య, వేణుగోపాలచారి, దాసరి ప్రసాద్, నవనీత, నిరంజన్, యాదగిరి, దేవమ్మ పాల్గొన్నారు.

రామంతాపూర్ చిన్న చెరువులో గుర్రపు డెక్క తొలగింపు : కార్పొరేటర్ శ్రీవాణి

గుర్రపు డెక్క తొలగింపు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

ఉప్పల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త : రామంతాపూర్ చిన్న చెరువులో గుర్రపు డెక్క తొలగింపు పనులు శనివారం ప్రారంభించారు.ఈ మేరకు పనులను స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ ఆధ్వర్యంలో పనులు చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీవాణి మాట్లాడుతూ రామంతాపూర్ చిన్న చెరువులో చెత్తాచెదారం వేయడం వల్ల చెరువు కలుషితం అవుతుందని, చెత్తను తొలగించి చెరువును సర్వంగా సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. చెరువులో దురాస్వనలో రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని, చెరువు వద్ద మున్సిపల్ సిబ్బందితో గస్తీ ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావ్, నాసు సతీష్, అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విడతల వారిగా నియోజకవర్గ సమస్యల పరిష్కారం : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



వినతి పత్రాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్.బి.నగర్, డిసెంబర్ 16 ప్రభాతవార్త: నియోజకవర్గంలో మిగిలిపోయిన సమస్యలను విడతలవారీగా పరిష్కరిస్తామని ఎల్బినగర్ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలో పాదయాత్ర చేసిన నేపథ్యంలో కాలనీవాసులు సమస్యల గురించి సుధీర్‌రెడ్డికి వినతి పత్రాలు ఇచ్చారు. ఆయా వినతి పత్రాలను శనివారం సుధీర్‌రెడ్డి తన నివాసంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలు ఇచ్చిన ప్రతి యొక్క వినతిపత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వారికి తగు సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.అలాగే నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరిగిందని తెలిపారు. డ్రైనేజీ, రోడ్డు సమస్యలు పరిష్కరిస్తామన్నారు. నియోజకవర్గ పరిధిలో దాదాపు 90 శాతం మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగిందని, శివారు ప్రాంతాల్లో ఉన్న వారికి మంచినీటి సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేస్తామని, నూతన సీసీ రోడ్లు, బిటీ రోడ్లు ఎక్కడెక్కడ అవసరం ఉంది తెలుసుకొని రోడ్లు వేస్తామని తెలిపారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతామని, బండ్లగూడా ఆనంద్‌నగర్ చౌరస్తానుంచి ఇందు అరణ్య రహదారి రోడ్డు వెడల్పు చేసి ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిస్తామన్నారు. ట్రాఫిక్ సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించామని త్వరలో ఆయా సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి ప్రణాళిక బద్ధంగా పరిష్కరిస్తామన్నారు. ఎల్బీనగర్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారించాలని ఎడిఇకి కార్పొరేటర్ శ్రీధర్‌రెడ్డి వినతి

ఎడిఇకి వినతి పత్రం ఇస్తున్న తోట శ్రీధర్‌రెడ్డి

సరూర్‌నగర్, డిసెంబర్ 16 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్ 27వ డివిజన్ పరిధిలో పెరుగుతున్న గృహాల నేపథ్యంలో కలుగుతున్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి తగినన్ని ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని స్థానిక కార్పొరేటర్, కార్పొరేషన్ బిజెపి ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్‌రెడ్డి అధికారులను కోరారు. ఈ మేరకు శనివారం ఆయన విద్యుత్ ఎడిఇ వినోద్‌ను కలిసి ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా గృహాల సంఖ్య పెరుగుతుండడంతో విద్యుత్ డిమాండ్ సైతం పెరిగి లో ఓల్టేజి సమస్యలు కలుగుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్లాటినం సిటీ, మారుతీనగర్, మన్‌సాని కాలనీ, వివేకానందనగర్, సాయిబాబా గుడి పరిసరాలు తదితర ప్రాంతాలలో కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలి

ఎల్‌బినగర్, డిసెంబర్ 16 ప్రభాతవార్త: లోక్‌అదాలత్‌ల ద్వారా కేసులను సత్వరమే పరిష్కరించుకోవచ్చని సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా పేర్కొన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ, తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ ఆదేశాల మేరకు డిసెంబర్ 30వ తేదీన రంగారెడ్డి కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, ఇదివరకు కోర్టుకు రాని కేసులు, కోర్టులో పెండింగ్లో ఉన్న కేసులను రాజీ ద్వారా లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఇందుకు ఎలాంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదని, ప్రజలంతా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

పేద వధువుకు ఉప్పల ఫౌండేషన్ చేయూత

పుస్తె మట్టెలు అందజేస్తున్న శ్రీనివాస్ గుప్తా

ఎల్.బి.నగర్, డిసెంబర్ 16 ప్రభాతవార్త: పేదింటి ఆడబిడ్డ పెండ్లికి ఉప్పల పౌండేషన్ అండగా ఉంటుంది ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు. నాగోల్ లోని ఉప్పల నివాసంలో శనివారం ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేటకు చెందిన పేదింటి వధువుకు పూస్తే మట్టెలు, చీర, గాజులు, పండ్లు, 100 కిలోల బియ్యాన్ని కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల ఫౌండేషన్ నిరంతరం సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. కులాలకు అతీతంగా, మతాలకతీతంగా పేదింటి ఆడబిడ్డల వివాహం కోసం ఉప్పల పౌండేషన్ ఎల్లప్పుడు చేదోడుగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బుడిగే భవాని, రజిత పాల్గొన్నారు.

పాడి గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

గంజాయి విక్రయిస్తున్న నిందితుడిని అరెస్ట్ చేసిన ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు

ఉప్పల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త : గంజాయి విక్రయిస్తున్న ఒక వ్యక్తిని ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎక్సైజ్ సిఐ చంద్రశేఖర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర కోల్హాపూర్‌కు చెందిన రవీంద్ర బిష్ట చంద్ర పాత్రో 52 గత కొంత కాలంగా ఎపిలోని వైజాగ్‌నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి నగరానికి తెచ్చి విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో నిందితుడు శనివారం ఉప్పల్‌భగాయత్‌లోని సురాపానం బార్ సమీపంలో తిరుగుతుండగా పోలీసులకు అనుమానం వచ్చి ప్రశ్నించగా తప్పించుకునేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 4 కిలోల పొడి గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లా ఎక్సైజ్ అధికారి డి.అరుణ్‌కుమార్, మల్కాజిగిరి ఎక్సైజ్ సూపరిటెండెంట్ బి.ముకుందరెడ్డి, సిఐ చంద్రశేఖర్‌గౌడ్, ఎస్ఐ అబ్దుల్ జబ్బార్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉప్పల్ మినీ శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శనలు

మినీ శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు

ఉప్పల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త : ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం లహరి ఘంటసాల శిష్య బృందం ఆధ్వర్యంలో కూచిపూడి నాట్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా రేమ్‌రేమ్ తనన, మూషిక వాహన, వెంకటాచల నిలయం, పాహిమాం, రాజరాజేశ్వరి, గంధం పూయరుగా, దోలాయర్బాల, పుష్పాంజలి, హిమగిరి తననయే, అదిగో, అల్లదిగో, మహాలక్ష్మి అష్టకం, గణేశా పచ్చ రత్నం తదితర అంశాలను కళాకారులు దీక్షిత, నేత్ర, నయన, ఐశ్వర్య, శాన్విత, పూజిత, అన్విత, లాస్య, బిందు, జాహ్నవి, ప్రసన్న, జేష్ఠ, తన్వి తదితరులు ప్రదర్శించారు. శనివారం వారంతపు సెలవు దినం కావడంతో ప్రజల నుంచి మంచి స్పందన ఉందని నిర్వహకులు తెలిపారు.

గడ్డి అన్నారం డివిజన్‌లో వీధి కుక్కల బెడదను పరిష్కరించాలి: బద్ధం

ఎల్.బి.నగర్, డిసెంబర్ 16 ప్రభాతవార్త: వీధి కుక్క కాటుకు గురైన గడ్డి అన్నారం శాంతినగర్‌కు చెందిన ఐదు సంవత్సరాల బిట్టు అనే బాలుడిని గడ్డి అన్నారం కార్పొరేటర్ బద్ధం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. సంఘటనకు సంబంధించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి దురదృష్టకరమైన ఎన్ని సంఘటనలు జరిగిన అప్పటికప్పుడు తాత్కాలిక చర్యలుచేపట్టి అధికారులు చేతులు దులుపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా ప్రణాళిక బద్ధంగా విధి కుక్కల బెడద నుండి ప్రజలకు ఊరట కలిగించే దిశగా ప్రయత్నాలు ఏమాత్రం చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఈ కొత్త ప్రబుత్వంలో నైనా ఇలాంటి విషయాలపై దృష్టి సాధించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నూతన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న వెంకట్‌రావు, లక్ష్మయ్య తదితరులు

వనస్థలిపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త : వనస్థలిపురంలోని సచివాలయ నగర్‌లోగల శ్రీ పద్మావతీ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆలయ గౌరవాధ్యక్షుడు రంగినేని వెంకట్‌రావు, ఆలయ చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్యలు కమిటీ సభ్యులతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకట్‌రావు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఆలయ చైర్మన్ లక్ష్మయ్య మాట్లాడుతూ ఈ నెల 23న జరిగే వైకుంఠ ఏకాదశి సందర్భగా ఆలయంలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాటు చేస్తామన్నారు. వృద్ధులకు, వికలాంగులకు స్వామి వారి దర్శనం చేసుకోవడానికి లిఫ్ట్ సౌకర్యం ఏర్పాటు చేసామన్నారు. దాతల, భకుతల సహకారంతో ఆలయంలో అభివృద్ధి పనులు చేస్తున్నామని, తిరుమలలో స్వామివారికి ఏ విధంగా పూజలు నిర్వహిస్తున్నారో అదే విధంగా ఇక్కడ కూడా ఆలయంలో స్వామివారికి వేద పండితుల మంత్రోచ్చారణలమధ్య సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి పివి సత్యనారాయణ, వైస్ ఛైర్మన్లు రేణిగుంట జగదీష్‌కుమార్‌గుప్త, బి.వి.పాపారావు, శ్రీధర్, పి.శ్యామల, జె.రామలక్ష్మి, కె.సాంబశివరావు, సునీల్‌కుమార్ గౌడ్, వెంకటేశ్వర్‌రావు, రమేష్‌బాబు, సలహాదారులు ఈమని చంద్రశేఖర్ రెడ్డి, అనూప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి శిశుమందిర్‌లో ఉచిత వైద్య శిబిరం

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి

సైదాబాద్, డిసెంబర్ 16 ప్రభాతవార్త: సరస్వతినగర్‌లోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో జనహిత సేవా ట్రస్టు కోహెన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ సహకారంతో యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకటరత్నమ్మ, జనహిత సేవా ట్రస్టు మధుకర్, లయన్స్‌క్లబ్ సురేష్, కృష్ణ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సేవలందించాలి : పూజల శ్రీనివాస్

పారిశుద్ధ్య సిబ్బందికి దుప్పట్లు పంపిణీ చేస్తున్న పూజల శ్రీనివాస్

మలక్‌పేట, డిసెంబర్ 16 ప్రభాతవార్త : సమాజానికి తమ వంతు సేవలు అందిస్తామని ప్రముఖ సంఘ సేవకుడు పూజల శ్రీనివాస్ పేర్కొన్నారు. మలక్‌పేటలోని పలు ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లపై ఉన్న నిరుపేదలకు, పారిశుద్ధ్య సిబ్బందికి దుప్పట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్రంగా చలి ఉన్న నేపథ్యంలో ఫుట్‌పాత్‌లపై నివసిస్తున్న పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పేదలకు సహాయ సహకారాలు అందించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. తమ ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నిర్వాహకులు పాల్గొన్నారు.